సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 19 | మార్చి | 2025 | పేజీలు : 19



## రామప్పను సందర్శించిన అమెరికా దేశస్తులు



2 లో




# ఆశల పల్లకిలో

- ఉమ్మడి జిల్లా పై వరాలు కురిసేనా!
- రాష్ట్ర బడ్జెట్ పై ఉమ్మడి జిల్లా వాసుల్లో ఆసక్తి
- ఉమ్మడి జిల్లాపై రాష్ట్ర ప్రభుత్వం కరుణించేనా ... !
- సమస్యల జాబితా చాంతాడంత

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: పెండింగ్ పనులకు నిధులు, కొత్త పథకాల అమలు వీటి కోసం అర్హుల ఎదురు చూపులు.... ఇలా ఉమ్మడి జిల్లా ప్రజలు అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశ పెట్టే బడ్జెట్ పై గంపెడాశలు పెట్టుకున్నారు. ఈ బడ్జెట్ లో తమ కలలు సాకారం అవుతాయా ... అని ఎదురు చూస్తున్నారు. మరో వైపు ఎమ్మెల్యే లు తమ నియోజకవర్గాల పరిధిలోని పనులకు కావాల్సిన నిధుల పై నివేదికలు సమర్పించారు. మంత్రులు కొండా సురేఖ, డాక్టర్ సీతక్క, వేంనరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లా నుంచే ప్రాతినిధ్యం వహిస్తుండడంతో ఉమ్మడి జిల్లా కు ఈ సారి బడ్జెట్లో నిధుల కేటాయింపు దండిగా ఉంటుందనే చర్చ జరుగుతుంది. ఉమ్మడి జిల్లా పై ప్రభుత్వం వరాలు కురిపిస్తే ఉమ్మడి జిల్లా ప్రగతి మరింత పరుగులు పెట్టనుంది.

**వరాలు కురిసేనా...** హైదరాబాద్ కు దీటుగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.నిధుల విడుదలలో జాప్యంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగులుతున్నాయనే మిగతా 2లో..

## కిలాడి లేడి అరెస్ట్

### మైనర్ బాలికను అపహరించి వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ముఠా అరెస్టు



హనుమకొండ ,మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య: నగరంలోని ఓ మైనర్ బాలికను అపహరించి అత్యాచారానికి పాల్పడిన అనంతరం వ్యభిచారం చేయించేందుకు యత్నిస్తున్న ఆరుగురు సభ్యుల ముఠా ను అరెస్టు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. ఇందులో ఒక మైనర్ బాలికతో సహా ఒక మహిళ, నలుగురు వ్యక్తులను మీల్స్కాలనీ పోలీసులు మంగళవారం అరెస్టు చేసినట్టు చెప్పారు. వీరి నుండి పోలీసులు ఒక కిలో ఎనిమిది వందల గ్రాముల గంజాయితో పాటు ఒక కారు, 75వేల రూపాయల నగదు, నాలుగు మిగతా 5లో..

### దేవాదుల ఫేజ్ లను పూర్తి చేయడానికి

# రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చాం**

**మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

3 లో





## మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ఘనస్వాగతం



హసన్ పర్తి మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, సాగునీటి పారుదల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్ తదితరులతో హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా ప్రజా ప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాదుల ప్యాకేజీ 3 లో భాగంగా నూతనంగా నిర్మించిన పంపు హౌస్ మోటార్లను ప్రారంభించేందుకు వచ్చిన రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా దేవన్నపేటకు చేరుకోగా వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల అధికారులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

### విద్యార్థులు పదవ తరగతి పరీక్షలలో

## అత్యుత్తమ ప్రతిభ కనబరచాలి

### ప్రధానోపాధ్యాయులు రవి

### ఘనంగాఆత్మీయ వీడ్కోలు, స్పోర్ట్స్ డే వేడుకలు



నెల్లికుదురుమార్చి18 మేజర్ న్యూస్(సూర్య): పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులుఅత్యుత్తమ ప్రతిభ కనబరిచిఉత్తీర్ణత శాతాన్ని పొందాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎం.రవి అన్నారు.మంగళవారంమండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రవి ఆధ్వర్యంలోఅన్యువల్ స్పోర్ట్స్ డే,పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి,పదవతరగతి విద్యార్థుల కు ఎండి నూరోద్దీన్ పరీక్షప్యాడ్లను బహుకరించి,పరీక్షలు ధైర్యంగా రా యాలని సూచించారు. స్పోర్ట్స్ డే లో భాగంగా పిడిసిహెచ్ ఐలయ్య ఆటలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులుఅనుకున్న లక్ష్యాన్ని సాధించే దిశగా శ్రద్ధగా విద్యనభ్యసించిలక్ష్యాన్ని చేరుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలోఅమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ పొన్నం మమత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆశల పల్లకిలో

మొదటి పేజీ తరువాయి..

వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. బడ్జెట్ లో నిధులు కేటాయిస్తే ఉమ్మడి జిల్లా ప్రగతి మరింత పరుగులు పెట్టనుంది. బడ్జెట్ లో జిడబ్ల్యూఎంసికి ఏ మేరకు కేటాయింపులుంటాయోనన్నది ప్రస్తుతం చర్చనీయంశంగా మా రింది. రోజు రోజుకూ పరిధి పెరుగుతూ , విస్తృత మవుతున్న జనాభాక నుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు నిధులు అవసరం ఉంది. బల్దియా కోరికల్లో ఎన్నింటికి నిధులిస్తారోనని వేచి చూస్తున్నాయి. రైల్వే శాఖ పర్యవేక్షణలో ప్రభుత్వం నిర్మిస్తున్న కాజీపేట ఫ్లైఓవర్ పనులు చివరి దశలో చతికిలపడుతున్నాయి. 72 కోట్ల అంచనా వ్యయంతో ప్రాజెక్ట్ ను చేపట్టగా ప్రస్తుతం రైల్వే ట్రాక్ పై బ్రిడ్జి నిర్మించాల్సి ఉంది. గుత్తేదారుకు 15 కోట్ల వరకు బిల్లులు చెల్లించాల్సి ఉందని తెలిసింది. జిఎండబ్ల్యూసి కి భూగర్భ డ్రెయినేజి నిర్మాణానికి 4,170 కోట్లు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. యూజీడి కోసం కేంద్రం నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన కేంద్ర బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదు. రాష్ట్ర బ డ్జెట్ లో నిధులు కేటాయింపు జరిగేనా అని ఎదురు చూస్తున్నారు. వరంగల్ లోని కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కుకు 1350 ఎకరాల విస్తీర్ణం లో గత ప్రభుత్వం నిర్మాణం చేసింది. టెక్స్ టైల్ పార్కులలో టి ఎస్ఐఐ ద్వారా రహ దారులు, ఇతర మౌలిక వసతులు కల్పించారు. వరంగల్ కు మరో వస్త్ర నగరిగా భావించినా ఆశించిన స్థా యిలో పెట్టుబడులు రాలేదు. ఎమ్మెల్యే రేవూరి విజ్ఞప్తి మేరకు సీఎం రేవంత్ రెడ్డి టెక్స్టైల్ పార్కును సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. మెగా టెక్స్ టైల్ పార్కులో అభివృద్ధి పనులకు సుమారు 160 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం జివో విడుదల చేసింది. నిధులు విడుదల కావాల్సి ఉంది. అదేవిధంగా జనగామ జిల్లా కొడకండ్ల లో 61 కోట్ల తో చేపట్టిన టెక్స్ టైల్ పార్కుకు నిధులు లేక నిలిచిపోయింది. ఉమ్మడి జిల్లా ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించాలనే లక్ష్యంతో వరంగల్ నడిబొడ్డున 56 ఎకరాలలో 24 అంతస్తులో నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి కావాల్సిన నిధులు కేటాయిస్తారనే ఆశతో ఎదురు చూస్తున్నారు. దేవాదులతో పాటు చిన్న కాళేశ్వరం తదితర సాగునీటి ప్రాజెక్టుల పై ప్రభుత్వం దృష్టి పెట్టి నిధులు కేటాయింపు చేస్తే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయనే చర్చ జరుగుతుంది. ఈ మేరకు ఫలాలు ప్రజలకు అందునున్నాయి.

### బడ్జెట్ పై ఆశలు...

ఉమ్మడి జిల్లాలో 4,792 పాఠశాలల్లో విద్యార్థులకు తగిన శౌచాలయాలు లేవు. కొన్ని చొట్ల నిర్వహణ లేక మరుగున పడ్డాయి. ఉమ్మడి జిల్లాలో సుమారు 38 లక్షల మంది జనాభాకు మిషన్ భగీరథ ద్వారా తాగునీరు అందించాల్సి ఉన్నా క్షేత్ర స్థాయిలో చాల సమస్యలు ఎదురువుతున్నాయి. బోరు బావులు, చేతి పంపులను వినియోగంలోకి తీసుక రావడానికి నిధులు లేమి నెలకొంది. రాష్ట్రంలో రెండో అతి పెద్దది కాకతీయ విశ్వ విద్యాలయం . 490 కళాశాలలో 3 లక్షల మంది విద్యార్థులకు డిగ్రీ, పీజీ, డిప్లొమా, వృతక్తి విద్యా కోర్సుల్లో విద్యా సేవలు అం దిస్తుంది. అయితే కేయూ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతుంది. ఉద్యోగులకు వేతనాలు చెల్లించలేక ఇబ్బంది పడుతుంది. ఏటా 150 కోట్లు అవసరమవుతాయి. వార్షిక బడ్జెట్ లో నిధులు కేటాయిం పులు జరుగుతాయనే ఆశతో అధికారులు ఉన్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 2009 లో పాలకుర్తి –చెన్నూరు రిజర్వాయర్ పనులు ప్రారంభించారు. నిధుల కొరతతో అసంపూర్తిగా వదిలేశారు. పరకాల నియోజకవర్గంలోని గీసుకొండ మండలం కొ నాయిమాకులం వద్ద 6 3 కోట్ల తో ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారు. భూసేకరణ పనులకు నిధులు కేటాయిస్తే 14వేల ఎకరాలకు సాగునీరు అందనుంది. సింగరేణి ప్రాంతంగా ఉన్న భూపాలపల్లి లో మైనింగ్ యూనివర్సిటీ కోసం కార్మికుల పిల్లలు ఎదురు చూస్తున్నారు. బిల్ ఫ్యాక్టరి పునరుద్ధరణ కు ప్రభుత్వం చొరవ చూపి పనులు ప్రారంభించాలని స్థానికులు కోరుతున్నారు. కేసముద్రంలో అ గ్నిమాపక కేంద్రం, డోర్నకల్ లో మిర్చి యార్డు ఏర్పాటుకు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుప్రతిని వంద పడకల ఆసుప్రతిగా అఫ్ గ్రేడ్ చేయాల్సి ఉంది. ఖిలా వరంగల్ కోటను మరింత అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దెందుకు నిధులిస్తారని పర్యాటకులు ఎదురు చూస్తున్నారు.



## రామప్పను సందర్శించిన అమెరికా దేశస్తులు

వెంకటాపూర్(రామప్ప) మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య: ములుగుజిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలోగల పాలంపేటలోని ప్రపంచ ప్రాఖ్యాతి గాంచిన రామప్ప దేవాలయంన్ని మంగళవారం అమెరికా దేశానికి చెందిన సామ్, నైట్ లు సంద ర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమా శంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయవిశిష్టతల గూర్చి టూరిజంగైడ్ గోరంట్లవిజయ్ వివరించగా రామప్పదేవాలయం చాలా అద్భుతంగాఉందని కొనియాడారు. అనంతరం రామప్ప చెరువును సందర్శించి బోటింగ్ చేసి ఆనందించారు.

## మంచినీటి కోసం అసెంబ్లీలో గొంతు వినిపించిన ఎమ్మెల్యే దొంతి

**నర్సంపేట ప్రజల దాహం తీర్చేందుకు డీ ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ మరమ్మత్తులకు నిధులు మంజూరు చేయాలి**

**పేదల ఇండ్లపై ఉన్న హై వోల్టేజ్ విద్యుత్ వైర్ల తొలగింపు చేపట్టాలి**

**పాకాల తూములు,లైనింగ్ మరమ్మత్తులకు అనుమతులు ఇవ్వాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

నర్సంపేట, మార్చి 18,మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ శాసనసభ సమావేశాల్లో భాగంగా మంగళవారం రోజున నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా మంచి నీటి కోసం గొంతు వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట నియోజక వర్గంలో పాకాల సరస్సు నుండి అధికారికంగా 30 వేల ఎకరాలు అనధికారికంగా మరో 10 వేల ఎకరాలు రవి, ఖరీఫ్ రెండు పంటలు పండుతున్నాయని దానిలో భాగంగా చివరి ఆయికట్టు వరకు నీరు వెళ్లడానికి కాలువల మరమ్మత్తు చేయాలని, తూముల లీకేజీ ద్వారా ఐదారు వేల ఎకరాలకు ఉపయోగపడే నీరు వృధాగా పోతుందని వాటి మరమ్మత్తుకై నిధులు కేటాయించాలని గతంలో కోరామని ఉప ముఖ్యమంత్రి నుండి ఆమోదం పొందిన ఇంకా పనుల మంజూరు కి ఇవ్వలేదని వేసవిలో మరమ్మత్తులకు వాతావరణం అనుకూలంగా ఉంటుందని వెంటనే నిధులు మంజూరు చేయాలని అన్నారు. నర్సంపేట పట్టణ దాదాపు 70 వేల మంది ప్రజలకు తాగునీరు అందించే ఉద్దేశంతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసినప్పటికీ ప్రజలకు త్రాగునీరు పూర్తి స్థాయిలో అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన డీ ఫ్లోరైడ్ ప్రాజెక్ట్ మరమ్మత్తు ద్వారా పట్టణ ప్రజలకు పూర్తిస్థాయిలో దాహం తీర్చే అవకాశం ఉందని అట్టి పనులకు సైతం అంచనాలు పంపించామని అన్నారు, పేద ప్రజల ఇండ్లపై నుండి వెళ్తున్న హై వోల్టేజ్ వైర్లు తొలగించేందుకు నిధులు



మంజూరు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరిన ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి. దానికి మంత్రి రాష్ట్ర రెవిన్యూ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి కోరినవన్నీ సంబంధిత శాఖ మాత్యులు సంబంధిత అధికారులను సమన్వయపరిచి వెంటనే నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.అని ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డి తెలిపారు.



## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య): మండలములోని మచ్చాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు అదే పాఠశాలలో 2001-2002 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు వేల్పుల సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,పెన్నులు,పెన్సిల్, స్కేల్, ఏరేజర్, షార్పునర్ తో కూడిన కిట్ ను అందించారు.ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి 10/10 జిపిఎ సాధించిన విద్యార్థులకు 5000 రూపాయలు ప్రోత్సాహకంగా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమములో పూర్వ విద్యార్థులు గటికే నాగరాజు,బోడకుంట్ల కర్నాకర్,మర్రి కుమార స్వామి, పత్తిపాక మల్లికార్జున్,మర్రి రాజు,రాజు, ప్రధానోపాధ్యాయులు యస్. రవీందర్,తిరుపతి రెడ్డి, ఆన్న పూర్ణ,రవీందర్ రెడ్డి,సంపత్ ,సురేఖ, సౌందర్య,రాజు పిడి, కుంట రవీందర్, గణేష్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడ్డ కొండ గొర్రె పిల్లను జూ పార్కుకు అప్పగించిన అటవీ శాఖ అధికారులు



గోవిందరావుపేట, మార్చి 18 (మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని బుస్సాపూర్ సమీప అడవుల్లో గాయపడ్డ కొండ గొర్రె పిల్లను అడవి శాఖ సిబ్బంది గుర్తించి చేరదీశారు. రోజువారీ ఉద్యోగ విధి నిర్వహణలో భాగంగా సిబ్బంది పనిచేస్తుండగా గాయపడ్డ కొండ గొర్రె పిల్ల వారికి కనిపించింది. దీంతో అటవీ శాఖ సిబ్బంది కొండ గొర్రె పిల్లకు ప్రత్యేక చికిత్స అనంతరం వరంగల్ లోని జూ పార్కు అప్పగించారు. పసరా ఫారెస్ట్ రేంజ్ అధికారి మాధవి శీతల్ ఆదేశాల మేరకు కొండ గొర్రె పిల్లను సురక్షితంగా జూ పార్క్ లో అప్పగించినట్టు చల్వాయి సెక్షన్ అధికారి వేణుగోపాల్, బీట్ అధికారులు దీప్ లాల్, అర్జున్ రెడ్డి తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

## లబ్దిదారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలి
## తహసీల్దార్ - యం.డి రియాజుద్దీన్



గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఇండ్లు లేని అర్హులైన లబ్దిదారులకు ఇంటి నిర్మాణంకు రూ.5 లక్షలు మంజూరు చేస్తుందని తహసీల్దార్ యం.డి రియాజుద్దీన్ తెలిపారు. కొనాయమాకుల గ్రామములో ఇంటి స్థలం వుండి ఇల్లు లేకుండా ఉన్న 25 మంది లబ్దిదారులతో మంగళవారం ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సంధర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఇంటి నిర్మాణాన్ని 450 చదరపు అడుగులలో నిర్మించుకోవాలని సూచించారు.బేస్ మెంట్ లెవల్ పూర్తి కాగానే మొదటి విడతలో లక్ష రూపాయలను లబ్దిదారులకు అందిస్తామన్నారు. మూడు విడతల్లో నిర్మాణానికి ప్రభుత్వం 5లక్షల సహాయం అందిస్తుందని వివరించారు.ఈ కార్రయమంలో పంచాయితి కార్యదర్శి హేమలత,మాజీ కో ఆప్షన్ సభ్యులు రహీం పాషా, వజ్ర రాజు, లాడె సంతోష్, కాందారి సంతోష్,బూర్గుల వెంకటేశ్వర్లు,మార్గం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ఫేజ్ లను పూర్తి చేయడానికి
# రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, మార్చి 18 ,మేజర్ న్యూస్ సూర్య: దేవాదుల ఫేజ్ 1,2,3లను పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటి పారుదల,ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా హసన్పర్తి మండలం దేవన్నపేట శివారులోని జె. చొక్కా రావు దేవాదుల ఎత్తిపోతల పథకం ఫేజ్-3, ప్యాకేజ్ -3 భాగంగా నూతనంగా నిర్మించిన దేవన్నపేట పంప్ హౌస్ మోటార్లను రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పంప్ హౌస్ లోని మోటార్లను రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పరిశీలించారు. దేవాదుల పంప్ హౌస్ కు సంబంధించిన ఫేజ్ 1, 2, 3లకు సంబంధించిన వివిధ అంశాలపై సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర సాగునీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్టు ఫేజ్ 3 కింద పంప్ హౌస్ పనుల పురోగతిపై సమీక్ష, పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. వాస్తవానికి పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రారంభ కార్యక్రమం బుధవారం జరగాల్సి ఉందన్నారు. అసెంబ్లీలో బడ్జెట్ సమావేశం, కేబినేట్ సమావేశాలు బుధవారం ఉండటంతో పంపు హౌస్ మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియను పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. ఎంత రాత్రి అయినా మోటార్ల స్విచ్ ఆన్ ప్రక్రియ పూర్తయిన తర్వాతనే హైదరాబాద్ కు తిరిగి ప్రయాణమౌతా మన్నారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ఫేజ్ 1,2,3లను పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఇటీవల కేంద్ర జల వనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ని కలిసినట్లు చెప్పారు. దేవాదుల లాంటి ప్రాజెక్టులకు బ్యాలెన్స్ ఫండ్ ను ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో సరైన విధంగా డాక్యుమెంటేషన్ అసంపూర్తిగా ఉందన్నారు. డాక్యుమెంటేషన్ పూర్తి చేసి బ్యాలెన్స్ ఫండ్ ను కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దోహదపడుతుంద న్నారు. దేవాదుల ఆయకట్టు కింద వివిధ కారణాల చేత సాగుకు ఇబ్బందులు ఎదురవుతున్న సమాచారం తమకు అందడంతో ఇక్కడికి ఇంత తొందరగా రావాల్సి వచ్చింది అన్నారు. పంటల సాగులో రైతులను తప్పనిసరిగా ఆదుకోవాలని ఉద్దేశంతో ఇక్కడి పంప్ హౌస్ ఆన్ చేయడం ద్వారా నీటిని అందించేందుకు వచ్చామన్నారు. ఈ పంపును ఆన్ చేయడంలో సమస్య ఎదురయిందన్నారు. ఈ పంపును ఆన్ చేయడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైతులను ఆదుకోవడం కోసం చర్యలు తీసుకునేందుకే ఇక్కడికి వచ్చినట్లు పేర్కొన్నారు. పంప్ హౌస్ ద్వారా ప్రత్యక్షంగా స్టేషన్ఘన్పూర్, పాలకుర్తి జనగామ, పరోక్షంగా పరకాల భూపాల్ పల్లి, కొంత వర్ధన్నపేట నియోజకవర్గాలకు సాగునీరు అందించేందుకు ఇక్కడికి వచ్చామన్నారు. దేవాదుల ప్రాజెక్టు గత పదేళ్లుగా ఎందుకు పూర్తి కాలేదనే విషయం అందరికీ తెలుసునని అన్నారు. దేవాదుల ఫేజ్ 1,2,3ని పూర్తిగా సమీక్షించి హైదరాబాద్ నుండి వచ్చినట్లు పేర్కొన్నారు. అవసరమైన నిధులను కేటాయించి అన్ని ఫేజ్ లను పూర్తి చేయడానికి యాక్షన్ ప్లాన్ తో చర్చించబోతున్నట్లు తెలిపారు. రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ దేవాదులకు ప్రాజెక్టును దివంగత రాజశేఖరరెడ్డి 2004లో చేపట్టారని అన్నారు. జల యజ్ఞంలో భాగంగా ఆనాటి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గోదావరి నీటితో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఆనాటి ఇందిరమ్మ ప్రభుత్వం లక్ష్యమని పేర్కొన్నారు. దేవాదుల ఫేజ్ 1 లో లక్షా నాలుగు వేల ఎకరాలు, ఫేస్ టూ 1,50,000 ఎకరాలు, పేజ్ 3లో మూడు లక్షల 50 వేల ఎకరాలు లక్ష్యంగా శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధి, కార్యదీక్ష ఎలా ఉంటుందో స్పష్టంగా చూస్తున్నారని అన్నారు. ఉమ్మడి జిల్లా తో పాటు సూర్యాపేట, సిద్దిపేటలను ఆయకట్టు ద్వారా కొద్ది పాటి నిధులతో అద్భుతమైన ఈ కార్యక్రమం పూర్తి చేయవచ్చనే ఆలోచన లేని కారణంగా దేవాదుల ప్రాజెక్ట్ ఆలస్యమైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో దేవాదుల ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైందన్నారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి సాగునీటి పారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సమీక్షిస్తున్నారని చెప్పారు. అనుకున్న ఆయకట్టు కంటే రైతులు ఎక్కువగా సాగు చేయడం వలన రెండో పంట సాగుకు రైతులకు నీటి ఇబ్బందుల్లో కలుగుతున్నాయని అన్నారు. ఎట్టి పరిస్థితులోనూ దేవాదుల ఫేజ్ 3 పంప్ హౌస్ ద్వారా నీరును అందించినట్లయితే 70వేల ఆయకట్టు పంటలను సురక్షితం చేయవచ్చని యుద్ధ ప్రాతిపదికన పంప్ హౌస్ మోటార్లను ప్రారంభిస్తున్నట్లు చెప్పారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే శ్రీహరి మాట్లాడుతూ దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవానికి విచ్చేసిన మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలకు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలు, రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. చివరి ఆయకట్టు వరకు వరకు పంటలను కాపాడాలని ఆలోచనతో దేవాదుల పంప్ హౌస్ మోటార్ల ప్రారంభోత్సవం చేశారని, ప్రత్యేక చొరవ తీసుకున్న మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర సీడ్స్ గ్రోవర్ ఫెడరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి సాగునీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జి డబుల్ ఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, దేవాదుల, సాగునీటి పారుదల, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సిల్వర్ జూబ్లీ వేడుక



రేగొండ,మార్చి18,మేజర్ న్యూస్(సూర్య) : మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో 1999-2000 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వవిద్యార్థులు సోమవారం వారి సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. 25 సంవత్సరాల తర్వాత కలుసుకోవడంతో వారు పూర్వ స్మృతులు గుర్తు చేసుకుంటూ ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. కుటుంబ బాధ్యతలను మోస్తూ ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా ఒకేచోటకు చేరుకొని అప్యాయంగా పలకరించుకున్నారు. చదువుకునే రోజుల్లో చేసిన అల్లర్లు,ఇతర జ్ఞాపకాలను నెమరు వేసుకుని సంతోషంగా గడిపారు. తమ వద్ద పాఠాలు నేర్చుకున్న విద్యార్థులు ఈరోజు ఉద్యోగాలు, వ్యాపారాలలో ఉన్నతంగా స్థిరపడడంతో ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తోటి వారికి, కన్నవారికి, పాఠశాలకు సహాయ సహకారాలు అందించడం మరిచిపోవద్దని ఉపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. అనంతరం పూర్వ విద్యార్థులు ఆట పాటలు, పలు పోటీలతో ఉత్సహంగా గడిపారు. పాఠాలను నేర్పిన గురువులైన కృష్ణ ప్రసాద్, వెంకట్ రెడ్డి, అశోక్, వీరేశం, వీరన్న ,జానీ, మురళీ లను సత్కరించారు. 25 ఏళ్ల నాటి విద్యార్థులను చూసిన ఉపాధ్యాయులు తన్మయత్వంతో మునిగిపోయారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకోవడానికి భయపడనవసరం లేదు



**ఇష్టంతో కష్టపడి చదవాలి**

**ప్రతి ఒక్కరికి విద్యార్థి దశ కీలకం**

**మంచి ఫలితాలు సాధించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి**

**కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**





ఏటూరునాగారం. మార్చి 18.మేజర్ న్యూస్ సూర్య: విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి భయపడవద్దని, ఇష్టంతో కష్టపడి చదవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం ఏటూరు నాగారం మండలం ఆకుల వారి ఘనపురం లోని ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులకు అందిస్తున్న భోజనశాల, వంటగదిని, సరుకుల స్టోరేజీ గదిని తనిఖీ చేశారు. సరుకులను వాటి బ్రాండ్ ను, నాణ్యతను, గడువు తేదీని పరిశీలించారు. వంట గదిలో శుభ్రత పాటించాలని, పరిశుభ్రత, నాణ్యతతో భోజనం తయారు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూ ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. నిర్దేశించిన కంపెనీలకు చెందిన స్టాక్ ను మాత్రమే వినియోగించాలని తెలిపారు. భోజనం రుచి, నాణ్యతను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు ఏ సమయానికి ఏయే ఆహారం ఇస్తున్నారని విద్యార్థులను అడిగారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు అన్ని రకాల పోషకాహారంతో కూడిన ఆహారాన్ని అందజేస్తున్నారని తెలిపారు. వివిధ రకాల విటమిన్ల, ప్రోటీన్లతో కూడిన ఈ ఆహారాన్ని కచ్చితంగా తీసుకోవాలని తెలిపారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించి మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివి సుఖ జీవితం పొందాలంటే విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, ప్రతిరోజు నాలుగైదు గంటలు చదువుపై శ్రద్ధ చూపాలని సూచించారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృధా చేయకుండా విద్యను అభ్యసించాలని, తెలియని విషయాలను ఉపాధ్యాయుల ద్వారా తెలుసుకోవాలని అన్నారు. ఉత్తమ ఫలితాలను సాధించడానికి నూతన విద్యా బోధన విద్యార్థులకు బోధించాలని ఉపాధ్యాయులకు తెలిపారు. చదువులో రాణిస్తామో రాణించమనే భయాన్ని తొలగించుకొని, ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రులు కన్న కలలను విద్యలో రాణించి నిజం చేయాలని అన్నారు.ప్రతిభ కనబరిస్తే అన్ని రంగాలలో రాణించవచ్చు.పలు అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలి.యువతి యువకులు విద్యారంగంలో తమ ప్రతిభను కనబరిస్తే అన్ని రంగాల్లో రాణించవచ్చని, వచ్చిన అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. మండల కేంద్రంలోని ఐటిఐ కళాశాలలో అగ్నిపత్ 2025- 26 సంవత్సరంలో భారత సైన్యంలో చేయడానికి ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే విధానంపై అవగాహన సదస్సు కు ముఖ్య అతిథిగాకలెక్టర్ హాజరై మాట్లాడుతూ యువత తమలోని ప్రతిభ కనపరిస్తే మన దేశం లోనే కాకుండా ఇతర దేశాలలో సైతం ఉద్యోగాలు పొందే అవకాశాలు వస్తాయని, యువత ఏదో ఒక రంగంలో విద్యను అభ్యసించడానికి చొరవ చూపాలని సూచించారు. భారత సైన్యంలో చేరడానికి ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు కష్టపడితేనే అన్ని ఫలాలను పొందుతారని అన్నారు. భారత సైన్యంలో చేరడానికి అవిహహాత యువతకు ముందుకు రావడం శుభపరిణామమని హర్షం వ్యక్తం చేశారు.అర్హత ఉండి పేదవారైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు. అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను అర్హత ఉండి పేదవారైన అందరికీ మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ దివాకర్ టి ఎస్ అన్నారు. మండలంలోని ముళ్ళకట్ట గ్రామంలో లబ్ధిదారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు కట్టుకోవడానికి ఆర్థిక స్థోమత లేని నిరుపేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇండ్ల నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం మొదటి విడత ఆరులకు నిధులను కేటాయించిందని, 5 లక్షల లోపు ఇంటి నిర్మాణ పనులు పూర్తి చేయడానికి నమూనా ఇంటిని ప్రతి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్మించామని అన్నారు. మొదటి విడత పనులు చేపట్టిన లబ్ధిదారులకు పునాది పనులు పూర్తయిన అనంతరం లక్ష రూపాయలను తమ బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, పిల్లర్లు వేసి స్లాబ్ వేసిన అనంతరం మూడు లక్షల రూపాయలను లబ్ధిదారుల ఖాతాకు జమ చేయడం జరుగుతుందని అన్ని పనులు పూర్తయిన అనంతరం మరో లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. గతంలో నిర్వహించిన సర్వే సందర్భంగా పేదలకు ఉన్న ఇండ్ల స్థలాల వివరాలను సేకరించడం జరిగిందని, ఇంటి స్థలం లేని లబ్ధిదారులకు మొదటి విడతలో ఇవ్వడం కుదరదని స్పష్టం చేశారు. ఇంటి స్థలం ఉండి ఇండ్లు మంజూరు కానీ లబ్ధిదారులు మండల కేంద్రాల్లోని ఎంపీడీవో ను కలిసి వివరించాలని, ఇప్పటి వరకు ప్రభుత్వం నుండి ఇండ్లు మంజూరు కాని వారికి మొదటి విడతలో ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు సకాలంలో ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఐటిఐ ప్రిన్సిపల్ ఎస్. జగన్ మోహన్ రెడ్డి, అసిస్టెంట్ ట్రైనింగ్ ఆఫీసర్ మోవీన్ కుమార్, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో, కార్యదర్శి, గ్రామ ప్రజలు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**




వరంగల్ ,మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోజిల్లా స్థాయిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిశీలన పురోగతిపై అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు 41422 దరఖాస్తులు రాగా అందులో 14,899 క్రమబద్ధీకరణకు మంజూరు చేసినట్టు తెలిపారు. ఫీజు చెల్లించిన 665 మందికి క్రమబద్ధీకరణ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు.ఎల్ ఆర్ ఎస్ కొరకు 26 ఆగస్టు 2020 కు ముందు దరఖాస్తు చేసుకొన్న వారు ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్చి 31లోగా 25 శాతం రిబెట్ తో ఫీజులు చెల్లించేలా ప్రోత్సహించాలని అన్నారు. కార్యక్రమంలో జెడ్పి సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన,నర్సంపేట , వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్లు ,పట్టణ ప్రణాళిక, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచండి

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18,మేజర్ న్యూస్( సూర్య): జిల్లాలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ,ఏపీఓలతో కలసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జిల్లాలో జాతీయ గ్రామీణఉపాధిహామీ( ఎన్ఆర్ఈజీఎస్ ) పనుల్లో వేగం పెంచి కూలీల సంఖ్య వంద శాతం హాజరయ్యే విధంగా





చర్యలు తీసుకోవాలని, మార్చి 31 లోపు, జిల్లాలో ఎన్ఆర్ ఈజీఎస్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులు కాలువ పూడికతీత, చెక్ డ్యాం నిర్మాణం, ఇంకుడు గుంతలు, తదితర అన్ని పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు.విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్లోఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సాల్ టోప్పో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్ రాజు,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని ఎంపీడీవోలు ఏపీఓలు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి




## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 18 మేజర్ న్యూస్:లే అవుట్ క్రమబద్ధీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.మంగళవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియపై లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్స్ తో అవగాహన కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ ఉన్న ఎల్ఎర్ఎస్ (లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని సూచించారు. ఎల్ఆర్ఎస్ పథకం ద్వారా ఈ నెలాఖరు వరకు ఫీజు చెల్లింపులో ప్రభుత్వం 25 శాతం రాయితీ అవకాశం కల్పించిందని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించినట్లు తెలిపారు. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్ లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్ వంటి పలు వెసులుబాట్లు కల్పించినట్లు తెలిపారు. ఒక లే అవుట్ లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉంటే, మిగిలిపోయిన 90 శాతం ప్లాట్లకు ఎల్అర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్ కు అవకాశం కల్పించారని, అలాంటి వారికి మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం ఉందని తెలిపారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎస్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి ఏదేని సలహాలు కొసం మున్సిపల్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.




జిల్లాలో 26.8.2020న ఎల్ ఆర్ ఎస్ కు 8312 ఇంటి ప్లాట్లు, 60 లే అవుట్స్ కు దరకాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఇప్పటికే 4909 మందికి క్రమబద్ధీకరణ సమాచారం అందినట్లు తెలిపారు. మిగిలిన దరకాస్తులు రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతి రాజ్ శాఖల అధికారులు విచారణ చేయనున్నారని అన్నారు.ఈ సందర్భంగా లే అవుట్స్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు సిటిజన్ లాగిన్ లో సాంకేతిక పరమైన ఇబ్బందులు వస్తున్నాయని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, సబ్ రిజిస్ట్రార్ రాము, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, టిపిఓ సునీల్, లే అవుట్ ఓనర్లు, లైసెన్స్ సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్లు తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ అర్బన్, మార్చి 18 ,మేజర్ న్యూస్ సూర్య: చిన్నారులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం, జనగామ మండలంలోని మరిగడి గ్రామ పంచాయతీలోని ఎంపీపీఎస్ పాఠశాల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కేంద్రంలో పిల్లలకు అందించే ఆహారాన్ని పరిశీలించి, చిన్నారులకు అందించే ఆహారం పట్ల అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నాణ్యమైన కూరగాయలు, ఆకుకూరలతో శుచిరుచికరమైన భోజనాన్ని అందించాలని సూచించారు. అలాగే వంట పాత్రలను తనిఖీ చేసి, కేంద్రంలోనూ, ఆహారం వండే వంట పాత్రల విషయంలో పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. కేంద్రానికి వచ్చిన గుడ్ల నాణ్యతను పర్యవేక్షించి, కొలత ప్రకారంగా గుడ్లు ఉండే విధంగా సరిచూసుకోవాలని, ప్రతిరోజూ చిన్నారులకు సక్రమంగా అందించాలన్నారు. పిల్లలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. కేంద్రం ద్వారా వారికి నేర్పిస్తున్న విద్యా బోధనలు, రైమ్స్ ను కలెక్టర్ ఆలకించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట జీసీడీఓ గౌసియా బేగం, సంబంధిత శాఖ అధికారులు, అంగన్వాడీ టీచర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కిలాడి లేడి అరెస్ట్

మొదటి పేజీ తరువాయి..

సెల్ ఫోన్లతో పాటు ప్రధాన నిందితురాలి ఇంటి వద్ద భారీ స్థాయిలో కండోమ్ ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో దామర మండల లాదేల్ల గ్రామానికి చెందిన ముస్కు లత, మైనర్ బాలిక, వరంగల్ శంభుని పేటకు చెందిన అబ్దుల్ అఫ్నాన్, షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్, మీర్జా ఫైజ్ బేగ్ ఆలియాస్ వదూద్ లను పోలీసులు అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ ఈ 11వ తేదిన మైనర్ బాలిక కనిపించడం లేదని వచ్చిన ఫిర్యాదుపై మీల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టి సదరు బాలికను ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించినట్టు తెలిపారు. బాలికనకు పోలీసుల సంరక్షణలో తీసుకోని విచారించగా తనను కొంత మంది వ్యక్తులు అపహరించి,గంజాయి త్రాగించి అనంతరం అత్యాచారానికి పాల్పడినట్లుగా సదరు బాలిక పోలీసులకు వెల్లడించారు. అప్రమత్తమైన పోలీసులు పోలీస్ కమిషనర్ అదేశాల మేరకు సెంట్రల్ డిసిపి షేక్ సలీమా పర్యవేక్షణలో వరంగల్ ఏసిపి అధ్వర్యంలో మూడు ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసిన నిందితులను పట్టుకొని విచారించగా ఈ వ్యవహారంలో ప్రధాన నిందితురాలైన ముస్కు లత, ల్యాదేళ్ళ గ్రామంలో వ్యభిచార వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులు మరణించడంతో మరో మైనర్ నిందితురాలికి తన ఇంటిలోనే ఆశ్రయం కల్పించినట్లు తెలిపారు. ప్రధాన నిందితురాలు వ్యభిచార వృత్తి కొనసాగిస్తుండంతో తన వృత్తిలో అవసరమైన కొత్త మహిళలు లేదా బాలికలను తీసుకొచ్చి ఈ వ్యభిచారం నిర్వహించడం ద్వారా పెద్ద మొత్తం డబ్బు వస్తాయని దానిలో నీకు కొంత డబ్బు ఇస్తానని మైనర్ నిందితురాలకి తెలపడంతో దీనికి సిద్ధపడిన మైనర్ నిందితురాలు తన స్నేహితరాలితో పరిచయమైన బాధిత బాలికను లక్ష్యంగా చేసుకొని మైనర్ నిందితురాలు ఇంస్టాగ్రాం ద్వారా బాధిత బాలికతో పరిచయం పెంచుకోవడమే కాకుండా




బాలిక స్కూల్ వెళ్లే సమయంలో నిందితురాలు బాధిత బాలికను కలవడం తో పాటు మైనర్ నిందితురాలి ప్రియుడైన నిందితుడు అబ్దుల్ అఫ్నాన్తో కలిసి బాలికను తీసుక వెళ్లి మద్యం, గంజాయిని త్రాగటం అలవాటు చేసినట్టు చెప్పారు. నిందితురాలిపై మరింత నమ్మకం కలిగేందుకు బాలికకు షాపింగ్ మాల్కు తీసుక వెళ్లి బట్టలను ఇప్పించడంతో వీరిపై నమ్మకం కలగడంతో సదరు బాధిత బాలిక వీరిని నమ్మి ఈ నెల 11వ తేదిన మైనర్ బాలికను నిందితురాలు తన ప్రియుడుతో మరో ఇద్దరు నిందితులైన షేక్సైలాని బాబా, మహ్మద్ అల్తాఫ్లతో కలిసి కారులో బయలుదేరి గంజాయి విక్రయాలు చేసే మీర్జా ఫైజ్ బేగ్ వద్ద గంజాయిని కొనుగొలు చేసి నర్సంపేట శివారు ప్రాంతంలో నిందితుల్లో ఒకడైన షేక్సైలాని బాబాకు చెందిన ఓ పురాతన ఇంటిలో బాధిత బాలికను తీసుకవెళ్ళి గంజాయి త్రాగించి షేక్ సైలాని బాబా బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు పేర్కొన్నారు. అనంతరం బాలికను రేపటి నుండి మేము చెప్పినట్లుగా వినాలి లేకుంటే నువ్వు గంజాయి త్రాగుతుండగా, అత్యాచారం చేసేది సెల్ఫోన్లో చిత్రికరించామని ఫేక్ మాటలు చెప్పి ఈ వీడియోను బయట పెడటామని బెదిరించి సదరు మైనర్ బాలికను ములుగు క్రాస్ రోడ్డు వదిలి అక్కడి నుండి పారిపోయినట్లు నిందితులు పోలీసుల ఎదుట అంగీకరించారు. నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా,వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మీల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ వెంకటరత్నం, ఎస్.ఐలు శ్రీకాంత్, సురేష్లతో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.




# పదవ తరగతి పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించిన తహసిల్దార్ రాజు



నెల్లికుదురు మార్చి 18 మేజర్ న్యూస్(సూర్య): విద్యార్థులుపరీక్షల సమయంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండాసరైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామనితహసిల్దార్ కోడి చింతల రాజు అన్నారు . మంగళవారంపదవ తరగతి పరీక్ష కేంద్రమైనటువంటిజడ్పీహెచ్ఎస్ పాఠశాలలో నిమౌలిక సదుపాయాలను తహసిల్దార్ కే రాజు పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూమార్చి 21నుండి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు త్రాగునీరు, మరుగు దొడ్లు,కాంపౌండ్ వాళ్ల వంటివాటిఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. విద్యార్థులుశ్రద్ధగా చదివి పరీక్షలురాసి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాల ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలి

**ఆలింకో పరికరాల పంపిణి సద్వినియోగపరుచుకోవాలి**

**జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 18,మేజర్ న్యూస్ (సూర్య): విద్యార్థులందరూ ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని,ఆలింకో పరికరాల పంపిణి సద్వినియోగపరు చుకోవాలని జిల్లా అదనపు (స్థానిక సంస్థలు)కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు జిల్లా విద్యాశాఖ, అలింకో వారి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.మహబూబాబాద్ జిల్లాలో ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు సహాయక పరికరాల కోసం అలింకో స్క్రీనింగ్ క్యాంపు ను గత సంవత్సరం లో నిర్వహించారు. మొత్తం 115 సీడబ్ల్యూ ఎస్ ఏన్ పిల్లలు హాజరు కాగా అందులో 94 సీడబ్ల్యూ ఎస్ ఏన్ విద్యార్థులు వివిధ రకాల ఉచిత ఉపకరణాలకు ఎంపికయ్యారు.ఈ యొక్క ఎంపికైన వివిధ మండలాలకు చెందిన 94 సీడబ్ల్యూ ఎస్ ఏన్ పిల్లలకు మొత్తం 202 పరికరాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో అందించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూరాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే అన్ని సదుపాయాలను దివ్యాంగులు పూర్తిస్థాయిలో వినియోగించు కోనేలా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని కోరారు. దివ్యాంగ విద్యార్థులకు పంపిణీ చేసే ఉపకారణాలను పరిశీలిస్తూ దివ్యాంగ పిల్లలతో మరీ తల్లిదండ్రులతో మాట్లాడుతూ వారిలో ఆత్మస్థైర్యం నింపారు. దివ్యాంగ విద్యార్థుల పట్ల సేవా దృక్పథంతో అంకిత భావంతో పనిచేయాలని ఐఆర్పిలను, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులను కోరారు. దివ్యాంగులకు విద్యా సేవలందిస్తున్న ఐఆర్పిలను, స్పెషల్ ఎడ్యుకేటర్లను అభినందించారు.జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ,ఈ యొక్క ఉచిత ఉపకరణాలను సరైన రీతిలో ఉపయోగిస్తూ విద్యార్థుల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దివ్యాంగ విద్యార్థులందరూ ప్రత్యేక విద్యా సేవలను ఉపయోగించు కుంటూ వారు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. ఐఆర్పిల ద్వారా అందించే హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ మరియు ఫిజియోథెరపి క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని తల్లితండ్రులను కోరారు.జిల్లా సహితవిద్య కోఆర్డినేటర్ ఆజాద్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పంపిణీ చేసే ఉపకరణాలు విలువైనవని, ఉపకరణాలను ఎలా వాడుకోవాలో తల్లిదండ్రులకు వివరించి బాధ్యత ఐఆర్పిలు తీసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలకు దివ్యాంగ విద్యార్థిను పంపించడం ద్వారా ఎస్కార్ట్ అలవెన్స్, ట్రాన్స్పోర్ట్ అలవెన్స్, గరల్స్ స్టయిఫండ్, రీడర్ అలవెన్సులు కూడా అందించబడతాయని తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులు భవిత కేంద్రాల ద్వారా వారి యొక్క విద్యా సేవలను వినియోగించు కోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎడి రాజేశ్వరరావు, డీఎస్ఓ అప్పారావు, అలింకో ఇన్చార్జి సురుష, మోహిత్, ప్రత్యేక విద్య ఉపాధ్యాయులు, ఐఈ ఆర్ పి లు, దివ్యాంగ విద్యార్థుల తల్లితండ్రులు, పాల్గొన్నారు.





## బాధిత కుటుంబాలకు బాసటగా ఉంటాం

**పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి**

**హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి**



తొర్రూరు మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య) : మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గ్రామ పంచాయతీ సిబ్బంది గండు బుచ్చయ్య మృతి చెందగా ఆయన సతీమణి గండు కొరమ్మ కుటుంబాన్ని, గ్రామ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్త మహ్మద్ నబి కుటుంబాన్ని, మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పరామర్శించి మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసి మృతికి తమ వ్యక్తిగత సంతాపాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సభ్యులను ఓదార్చుతూ, ఇలాంటి పరిస్థితుల్లో కుటుంబానికి మద్దతుగా నిలవడం అనేది నైతిక బాధ్యత అని పేర్కొన్నారు. బాధిత కుటుంబాలు ఎవరు కూడా ధైర్య పడవద్దు అని, వారికి ఎల్లవేళలా తను అండగా ఉంటానని తెలిపారు., ఇలాంటి విపత్తుల సమయంలో కుటుంబానికి అండగా ఉండటం నాయకుల బాధ్యత అని అన్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా అవసరమైన సహాయాలను అందించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూర్ గ్రంథాలయం సమస్యల నిలయం

**పార్కింగ్ ప్లేస్ లేక పాఠకులు పరేషాన్**

**ఇరుకు గల్లీలో ఇక్కట్లు గ్రంథాలయం మూలలకు మూత్ర విసర్జనలు**

**డ్రైనేజీ దుర్గంధ వాసనకు ఇబ్బందులు పడుతున్న పాఠకులు**









తొర్రూర్ మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య: ప్రత్యేక కథనం స్థానిక డివిజన్ కేంద్రంలో గ్రంధాలయం, ఓ పుస్తక ఆలయంగా ఉండాల్సి ఉంది, ఇలాంటి గ్రంథాలయానికి అనేకమంది పాఠకులు వస్తు వారికి కావలసిన పుస్తకాలను అధ్యయనం చేసి, పోటీ పరీక్షలకు సిద్ధం చేయుటకు, ఇది ఎంతో దోహద పడవలసి ఉంది. కానీ 2007లో జూన్ 25న 9.50 లక్షల వ్యయంతో ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం భారీ, మధ్యతర నీటి పారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేతుల మీదుగా నూతన భవన నిర్మాణాన్ని శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ భవనం కంటాయపాలెం రోడ్డు పక్కన పోలీస్ స్టేషన్ కు వెళ్లే ఇరుకు గల్లీలో, నిర్మాణం చేయడం జరిగింది. దానిమూలంగా ద్విచక్ర వాహనాలకు పార్కింగ్ కూడా స్థలం లేకపోవడంతో, నిరంతరం గ్రంథాలయానికి వచ్చే పాఠకులు అనేక ఇబ్బందులకు గురవుతు న్నారు. దాని పక్కనే, డ్రైనేజీ కాలువ ఉండడం మూలంగా ఆ దారిన వెళ్లే పాదా చారులు, మూత్ర విసర్జన అక్కడ చేయడం మూలంగా దుర్గంధం వాసన, వస్తుందని పుస్తకాలయానికి వచ్చే పాఠకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాధారణంగా గ్రంథాలయం అనేది విశాలమైన ప్రాంగణంలో ఎలాంటి అలజడి లేని ప్రాంతంలో ఉండాలి, కానీ ఇక్కడ రద్దీగా ఉండే ప్రాంతంలో గ్రంథాలయం ఏర్పాటు చేయడం మూలంగా, మెయిన్ రహదారి నుండి పోయే వాహనాల యొక్క శబ్దాల మూలంగా, గ్రంథాలయంలో పాఠకులకు ఇబ్బందిగా మారిందని చెప్పుకొస్తున్నారు. గతంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా గ్రంథాలయం గోడలు నెర్రెలు భారీ వర్షం కురిసినప్పుడు కప్పు పైభాగం నుండి నిమ్ము వస్తు నీళ్లు కిందకు ఊట ఉట్టుతుంటాయని, స్థానికులు ముచ్చటిస్తున్నారు. కనీసం టాయిలెట్ గది కూడా, పైకప్పు డ్యామేజ్ అయి ఉండడంతో, ఎప్పుడు కూలి మీద పడుతుందో అని ఆందోళన చెందుతున్నారు. ప్రధాన గేటు లోపల ఫ్లోరిన్ కూడా చేయకుండా వదిలివేయడంతో మట్టి నేల ఉండడం మూలంగా పిచ్చి మొక్కలు కూడా మొలిచి, క్రిమీ కీటకాలకు నిలయంగా ఈ గ్రంథాలయం ఉండడం చర్చనీయాంశంగా మారింది. దీనంతటికీ కారణం ఆనాటి అధికారుల అలసత్వ మో లేక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం తెలియదు కానీ, పేరుకే డివిజన్ కేంద్రం లాగా ఉండడం, గ్రంథాలయం మాత్రం సమస్యల నిలయంగా మారిపోవడం విశేషం. కావున ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు దీనిపై దృష్టి సరించి, ఈ గ్రంథాలయాన్ని వేరే చోటుకు తరలించి నూతన భవన నిర్మాణాన్ని ఏర్పాటు చేసి పాఠకులకు హాలాద వాతావరణము ఏర్పాటు చేసి గ్రంథాలయాన్ని రక్షించాలని కోరుతున్నారు.

# బీమా చేయండి ధీమాగా ఉండండి

## సొల్లేటి రాములు కుటుంబానికి ఆర్థిక చేయూత

## 10 లక్షల రూపాయల చెక్కును రాములు కుటుంబానికి అందించిన పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులు

## పోస్టల్ సూపరిండెంట్ హనుమంతు

టేకుమట్ల మార్చి18 మేజర్ న్యూస్ సూర్య : ప్రతి వ్యక్తి తపాల శాఖలో బీమా చేసి ధీమాగా జీవించండి అని పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరిండెంట్ హనుమంతు అన్నారు. ఇటీవల రాఘవరెడ్డిపేట చలివాగు లో ప్రమాదవశాత్తు గల్లంతై చనిపోయిన వెల్లంపల్లి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ వర్కర్.సొల్లేటి రాములు కుటుంబానికి పదిలక్షల రూపాయల ప్రమాద భీమా





చెక్కును మంగళవారం వెల్లంపల్లి గ్రామంలో పోస్టల్ డిపార్మెంట్ వారు అందించారు.రాములు 699 రూపాయలతో పోస్టాఫీసులో బజాజ్ గ్రూప్ ఆక్సిడెంట్ పాలసీని తీసుకున్నాడు.ఆ పాలసీని తీసుకున్న 2 నెలలకే చాలివాగు ప్రమాదంలో చనిపోవడం జరిగింది.రాములు కుటుంబ సభ్యులకు ఈ చెక్కును అందించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మా కుటుంబానికి అండగా నిలిచిన పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీవో పనస అనిత, ఎంపీఓ సురేష్ కి పోస్టల్ డిపార్ట్మెంట్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ హనుమంతు, భూపాలపల్లి పోస్టల్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ.ఇండియా పోస్ట్ పేమెంట్స్, హనంకొండ మేనేజర్ ప్రమోద్ .లింగమూర్తి .నరేష్ ,మెయిల్ ఓవర్సీర్ సురేష్,నరేష్,స్పెషల్ ఆఫీసర్ శైలజ ,టేకుమట్ల ఎంపీడీవో అనిత ,ఎంపీ ఓ సురేష్ టేకుమట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఉప సర్పంచ్ కూర వెంకట రాజిరెడ్డి, గ్రామీణ తపాలా ఉద్యోగులు.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం భోజనం అందించాలి



కాటారం, మార్చి 18, మేజర్ సూర్య న్యూస్: విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, శుభ్రత తో కూడిన భోజనం అందించాలని డిఆర్డిఓ నరేష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి ఆశ్రమ పాఠశాలను ఎంపీడీవో అడ్డూరి బాబుతో కలిసి సందర్శించారు. వసతి గృహంలో ఆహార పదార్థాల నాణ్యత, వాటి గడువు తేదీ పరిశీలించడంతో పాటు స్టాగ్ రిజిస్టర్ను పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు అవి ఎన్ని వచ్చాయి, వాటి నాణ్యత ఎలా ఉంది అనేది విద్యార్థుల కమిటీ ద్వారా పరిశీలన జరిపి రిజిస్టర్లో వాటి సంతకం తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజన పెట్టాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారు లేదా అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థుల్లో కలిసి భోజనం చేశారు. కాటారం మహాత్మ జ్యోతిబాపూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాలయం కాటారం తహసిల్దార్ నాగరాజు సందర్శించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వీరస్వామి, ఆర్ ఐ వెంకన్న, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.





## కొమ్మాల జాతరలో పారిశుధ్య పనుల పర్యవేక్షణ

గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య) మండలంలోని కొమ్మల జాతర కు వెళ్ళే ప్రధాన మట్టి రోడ్డుపై దుమ్ము లేవకుండా గ్రామ పంచాయితీ ఆద్వర్యంలో ట్రాక్టర్లకు ట్యాంకర్ లను ఏర్పాటు చేసి రోడ్డుపై నీళ్లు చల్లిస్తున్నట్లు మండల పంచాయితీ అధికారి ఆడేపు ప్రభాకర్ తెలిపారు.రథోత్సవం సంధర్భంగా ఎంపీవో ప్రభాకర్ మంగళవారం పనులను పర్యవేక్షించారు.లక్షలాది మంది భక్తులు తరలివస్తున్న కొమ్మాల జాతరలో పారిశుధ్య పనులను,భక్తులకు త్రాగు నీటి సమస్యలు లేకుండా ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు.9 మంది పంచాయితీ కార్యదర్శుల పర్యవేక్షణలో 30 మంది గ్రామాల పంచాయితి సిబ్బంది,రోజు వారీ కూలీలను ఏర్పాటు చేశామన్నారు.జాతర ముగిసిన తరువాత పూర్తి స్థాయిలో జాతర పరిసరాలలో వ్యర్థాలను తొలగించి, బ్లీచింగ్ చల్లిస్తామన్నారు.ఈ కార్యక్రమాల్లో కార్యదర్శులు శంకర్ రావు,ప్రశాంత్,మహేష్,శ్రీధర్, రవి కర్ బాబు,నరేష్,అనిల్, చిత్త రంజన్,సిబ్బంది పాల్గొన్నారు.

## గారేపల్లి వాసికి బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు



కాటారం, మార్చి 18 , మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం గారేపల్లి వాసికి ముంబైలో బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు దక్కింది. మంగళవారం ముంబైలో జరిగిన కార్యక్రమంలో భారతదేశ మొట్టమొదటి ఐపిఎస్ అధికారిని, పుదుచ్చేరి మాజీ లెఫ్ట్ నెంట్ గవర్నర్ డాక్టర్ కిరణ్ బేడీ , ప్రముఖ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిని సైనా నెహ్వాల్ చేతుల మీదుగా సుంకరి శ్రీధర్ పటేల్ బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు తీసుకున్నారు. సుంకరి శ్రీధర్ గత కొన్ని సంవత్సరాలుగా పూణేలో ప్రముఖ ఇంటర్నేషనల్ స్కూల్లో ప్రిన్సిపాల్ గా పని చేస్తున్నారు. శ్రీధర్ కు అవార్డు రావడం పట్ల గారేపల్లి వాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## వర్ధిని ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత



స్టేషన్ ఘనపూర్, మార్చి18,మేజర్ న్యూస్(సూర్య):వర్ధిని ఫౌండేషన్ వారి సహకారంతో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని చాగల్లు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు రానున్న పరీక్షల దృష్ట్యా పరీక్ష సామగ్రిని స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, కాంగ్రెస్ నాయకుడు సొదరపల్లి సంపత్ రాజ్ ఆధ్వర్యంలో మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న మౌలిక వసతులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా విద్యార్థులు పట్టుదలతో చదివి జీపీఏ లో 10/10 మార్కులు సాధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధిని ఫౌండేషన్ బాధ్యులు తన్నీరు రమేష్ ,ఎండి.హాఫీజ్,కొర్ర వెంకటేష్ నాయక్, ఇల్లందుల రాజు, కాంగ్రెస్ యూత్ నాయకులు ఐలపాక శ్రీనివాస్, పొన్న రాజేష్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సీఈఐఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలి: ఎస్ ఐ అభినవ్



కాటారం, మార్చి 18, మేజర్ సూర్య న్యూస్: సి ఈ ఐ ఆర్ పోర్టల్ ను సద్వినియోగం చేసుకోవాలని కాటారం ఎస్సై అభినవ్ అన్నారు. మంగళవారం చోరీకి గురైన, పోగొట్టుకున్న 5 సెల్ ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్లు పోగొట్టుకున్న దొంగతనాన్ని గురైన అట్టి ఫోన్ వివరాలను సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. దీని ద్వారా ఫోను పొందే అవకాశం ఉంటుందని. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరైనా మొబైల్ ఫోన్లను అనుమానిత వ్యక్తులు ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీస్ స్టేషన్ లో అప్పగించాలని అన్నారు. అంతేకానీ అలాంటి వస్తువులను తమ దగ్గర ఉండడం నేరమని ఎస్సై అభినవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొబిషనరీ ఎస్ఐ గీత, కానిస్టేబుల్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల విద్యార్థులకు ఉచిత సహాయ ఉపకరణాల పంపిణీ



## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అలీంకో సంస్థ కార్పొరేషన్ సహకారంతో, జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 66 మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ ఉపకారణాలను వారికి అందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు అనేక పథకాలను ప్రవేశపెట్టిందని, దానిలో భాగంగానే ఈ సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అలాగే విద్యార్థుల తల్లిదండ్రులు, గురువులు వారిని ఆదర్శంగా తీర్చిదిద్ది, ప్రోత్సహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రమేష్, ఏసీజీఈ రవి కుమార్, డీసీఈబీ అసిస్టెంట్ సెక్రటరీ రామరాజు, ఏఎంఓ శ్రీనివాస్, జీసీడీఓ గౌసియా బేగం, అలింకో సంస్థ ప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 18 ,మేజర్ న్యూస్ సూర్య: సమాజంలో ఆపదలో ఉన్న వారికి దాతలు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాలయ ప్రాంగణం వద్ద తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ప్రావీణ్య రక్తదానం చేసి ఉద్యోగులకు, దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తలసేమియా బాధితుల కోసం మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన అధికారులకు కలెక్టర్ అభినందనలు తెలియజేశారు. రక్తదాతలకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి ఆకవరం శ్రీనివాస్ కుమార్, డిఆర్డిఓ మేన శ్రీను, బీసీ సంక్షేమ శాఖ అధికారి రామ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



# ఉపాధి హామీ పనులను త్వరగా పూర్తి చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ, మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య; ఉపాధి హామీ పథకం పనులను నిర్దేశిత గడువు మార్చి 31నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా దామెర మండలంలోని సీతారాంపురంలో ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మితమవుతున్న పౌల్ట్రీ ఫార్మ్ మదర్ యూనిట్, డ్రాగన్ ఫ్రూట్ తోటను కలెక్టర్ పరిశీలిం చారు. నిర్మాణ పనుల పురోగతిని గురించి అధికారులను, సంబంధిత రైతు లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించి నిర్దేశిత లక్ష్యాన్ని పూర్తి చేయాల న్నారు. దుర్గం పేట గ్రామంలో ఈజీఎస్ కింద నిర్మించిన సిసి రోడ్లను కలెక్టర్ పరిశీలిం చా రు. స్థానికులతో కలెక్టర్ మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా దామెరలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా కుట్టు శిక్షణ నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేం ద్రాన్ని పరిశీలించారు. శిక్షణ కేంద్రానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసు కున్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, అదనపు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు చేసేందుకు రైతులు ముందుకు రావాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ,మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: రైతులు తక్కువ నీరు, అధిక ఆదాయం ఇచ్చే ఆయిల్పామ్ సాగు చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద కోరారు.మంగళవారం కలెక్టరేట్లో రాష్ట్ర ఉద్యానవన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు వరి, మొక్కజొన్న పంటల సాగుపైనే ఎక్కువ శ్రద్ధ చూపిస్తున్నారని, ఈ పంటలకు ఎక్కువ పెట్టుబడి చేయాల్సి వస్తుందని అన్నారు.ఆయిల్పామ్ పంట సాగుకు ప్రభుత్వం సబ్సిడీపై మొక్కలను, డ్రిప్పు ఇస్తుందని తెలిపారు. పంటను కూడా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు.ప్రస్తుతం ఇతర దేశాల నుంచి పామాయిల్ దిగుమతి చేసుకోవడం జరుగుతుందని, అదే మనమే ఆయిల్పామ్ సాగు చేస్తే రాబోవు రోజుల్లో ఎగుమతి చేసే స్థాయికి చేరుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా ఉద్యానవన అధికారి సంగీత లక్ష్మీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# సంక్షోభంలో వ్యవసాయరంగం

**రైతు కుటుంబాలకు ఉచిత విద్య,వైద్యం అందించాలి**

**75 శాతం సబ్సిడీతో ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అందించాలి**

**వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర చట్టబద్ధత కల్పించాలి**

**లాభసాటి వ్యవసాయ విధానం కోసం అందరు కలసి రావాలి**

**తెలంగాణ రైతు సంఘం గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ**

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్**

**వంచనగిరిలో ఎడ్లబండ్లతో ప్రదర్శన**




గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశంలో ప్రత్యక్షంగాను పరోక్షంగాను నేటికీ 75% మందికి ఉపాధినిస్తున్న వ్యవసాయ రంగం సంక్షోభంలోకి నెట్టివేయ బడుతుందని తెలంగాణ రైతు సంఘం గౌరవాధ్యక్షులు ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు.గీసుగొండ మండలం వంచనగిరి గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎడ్లబండ్లతో ప్రదర్శన నిర్వహించి అనంతరం గ్రామ సదస్సును అధ్యక్షులు మోకిడి పీరయ్య అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన వెంకటనారాయణ మాట్లాడుతూ మారుతున్న కాలానుగుణంగా సాంకేతిక నాగరిక



విలువలకు తగిన విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడంలో ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్మాణాత్మకంగా పని చేయడంలో చిత్తశుద్ధిని చూపలేకపోవడంతో చిన్న,సన్నకారు రైతులు వ్యవసాయం చేయాలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు.వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు నష్టాల్లోనే మూతపడ్డయని, లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులు నిరాశ్రయులుగా మారిపోయారు అని వెంకట్ నారాయణ తెలిపారు.ప్రభుత్వాలు రైతాంగానికి అరాకొర సదుపాయాల పేరుతో నగదు సహాయాలు అందిస్తూ రైతాంగం వ్యవసాయాన్ని నెట్టుకు వచ్చేలా చేస్తున్నారు కానీ శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వాలు ఆలోచించక పోవడం రైతాంగం ఆలోచించాలని అన్నారు.చట్టసభలో రైతుల గురించి మాట్లాడేవారు కరువయ్యారని అన్నారు. ఈ మధ్యకాలంలో దేశవ్యాప్తంగా జరిగిన రైతాంగ పోరాటం ప్రపంచాన్ని కదిలించిందని,వీరిని మన వైపు మళ్ళించేలా చేస్తున్న కారణంగా రైతు వ్యతిరేక చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెనక్కి తీసుకోలేక తప్పలేదన్నారు. తెలుగు రాష్ట్రాల్లోని రైతాంగ పోరాటాలు చాలా బలహీనంగా ఉన్నాయని, తగినంత విధంగా రైతాంగ సంక్షేమ కార్యక్రమాలను ఇక్కడ ప్రభుత్వాల చేత రూపొందించలేక పోతున్నామని తెలిపారు.ఇప్పటికే మార్కెట్ దళారీ దోపిడీని మనం నిర్మూలించలేక పోయామని అన్నారు.రైతంగమంతా పార్టీలకు అతీతంగా ఐక్యతతో రైతాంగ ఉద్యమాలు నిర్మించవలసిన అవసరం ఉందని, వ్యవసాయాన్ని రక్షించుకోవలసిన అవసరం అందరిపై ఉందని తెలిపారు. అనంతరం తెలంగాణ రైతు సంఘం సలహాదారులు సోమరామ్మూర్తి మాట్లాడుతూ రైతులు రైతాంగ హక్కులను కాపాడుకోవాలంటే రైతులంతా ఐక్యతగా ఉంటూ హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని,ఈ ప్రభుత్వాలు సంక్షోబానికి గురికాకుండా కలిసికట్టుగా ఉద్యమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు.సంఘ రాష్ట్ర కన్వీనర్ సోమీడి శ్రీనివాస్ మాట్లాడుతూ రైతులంతా తెలంగాణ రైతు సంఘం కార్యక్రమాన్ని బలపరుస్తూ మన రాష్ట్రం, జిల్లాలో గ్రామ కమిటీలు మండల కమిటీలు వేసుకొని సంఘాన్ని బలోపేతం చేయాలని,రైతంగం,యువతి యువకులు ముందుకురావాలని కోరారు.మద్దతు ధర చట్టబద్ధత చేయాలని,వ్యవసాయ రంగానికి జాతీయ ఉపాధి హామీ పథకం వర్తిచేయాలని,రైతుల పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.వ్యవసాయ కుటుంబాలకు చెందిన వారికి ఉచిత విద్య, వైద్యం అందించాలని,ప్రభుత్వ గ్యారంటీతో విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు,వ్యవసాయ యంత్రాలను,75% సబ్సిడీతో ప్రభుత్వమే అందించాలని,వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేయాలని కోరారు.50 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులు భార్య, భర్తకు 6000 రూపాయల ఫించన్ అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఊరటి అంశాల రెడ్డి, కోశాధికారి రవీందర్, జిల్లా కమిటీ నాయకులు దుగ్గొండి మండలం అధ్యక్షులు పుచ్చకాయల బుచ్చిరెడ్డి, దుగ్గొండి మండలం ప్రధాన కార్యదర్శి లాడే మోహన్ రావు,గీసుకొండ మండల కార్యదర్శి బరపటి రవీందర్,వంచనగిరి గ్రామ అధ్యక్షులు భీమిలి రామారావు,ఉపాధ్యక్షులు కంచె యాదగిరి,కార్యదర్శి కావటి బుచ్చయ్య, కాల్వ వేణు,ఎండి బషీర్, రంపిస సదానందం,మోకిడా బాబురావు, మేరుపల్లి సురేష్, మైనాల నరసింహరావు,కుప్పాల సతీష్, బొల్లం సాంబయ్య, మోకిడే చంద్రరావు,రైతులు పాల్గొన్నారు

## యువతకు వరం...రాజీవ్ యువవికాసం

**సంగెం మండల యూత్ అధ్యక్షులు - డా.గుగులోతు రమేష్ నాయక్**



గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య) : రాజీవ్ యువ వికాసం పథకం ను యువత సద్వినియోగం చేసుకొని మంచి ఉద్యోగాలు సాధించాలని సంగెం మండల యూత్ అధ్యక్షులు డా.గుగులోతు రమేష్ నాయక్ పూపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి యువకులకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లభించకపోవడంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే సంకల్పంతో ఆరువేల కోట్లతో ఐదు లక్షల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం అనే పేరుతో చదువుకొని చైతన్యం ఉన్నవారికి రూ.నాలుగు లక్షల వరకు ఇవ్వాలనే ఆలోచనలతో ఈ స్కీంను ప్రారంభించినట్లు సంగెం మండల యూత్ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్ తెలిపారు.ప్రతి విద్యార్థికి లబ్ధి చేకూరాలని, ప్రతి నియోజకవర్గానికి 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఎంఎల్ఏ దృష్టికి తీసుకుపోయినట్లు తెలిపారు. రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగాలేకున్న యువకులకు మంచి చేయాలనే ఉద్దేశంతో రాజీవ్ యువ వికాసం పథకంను ప్రారంభించడం గొప్ప విషయమన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను వాడుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని డాక్టర్.రమేష్ నాయక్ యువతకు సూచించారు

## గుర్రం వర్ష శ్రీ కి స్వర్ణనంది పురస్కారం




**వర్ష శ్రీ కి పలువురి అభినందనలు**

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 18 మేజర్ న్యూస్: ఉగాది పురస్కారాల్లో భాగంగా భరతనాట్యంలో ప్రతిభ కనబరిచిన గుర్రం వర్షశ్రీ జాతీయస్థాయి గౌతమి స్వర్ణనంది పురస్కారానికి ఎంపిక య్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన గుర్రం సుజాత- రాజశేఖర్ దంపతుల కుమార్తె వర్ష శ్రీ ఇటీవల జిల్లా కేంద్రంలో నిర్వహించిన భరతనాట్యం పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. హైదరాబాద్ చిక్కడపల్లి త్యాగరాయ గాన సభ లో నిర్వహించిన కే ఎన్ డి చారిటబుల్ ట్రస్ట్ విశ్వవిఖ్యాత ఆరట్స్ కల్చర్ అకాడమీ నిర్వాహకులు ఎస్వీఆర్ వెంకటేష్, కోటేశ్వరమ్మ, దైవజ్ఞశర్మ పలువురు డాన్స్ మాస్టర్ల ఆధ్వర్యంలో గుర్రం వర్షశ్రీని స్వర్ణనంది అవార్డుతో ఘనంగా సత్కరించారు. భరతనాట్యంలో విశేష ప్రతిభ చూపడానికి కారణమైన డాన్స్ మాస్టర్ తూర్పాటి నానికి వర్షశ్రీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వర్ష శ్రీ కి అవార్డు రావడం పట్ల ఆమె తల్లిదండ్రులు స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# ఖబడ్దార్ రాజయ్య నీబుద్ధి మార్చుకో




మతి భ్రమించి మాట్లాడుతున్న రాజయ్య

### కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి

స్టేషన్ ఘనపూర్, మార్చి18,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి సభ దిగ్విజయం అయినందుకుబీఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రాజయ్య మతి భ్రమించి మాట్లాడుతున్నాడని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శిరీష్ రెడ్డి మాట్లాడారు.ముందుగా సీఎం సభను విజయవంతం చేసిన పార్టీ కార్యకర్తలకు, మహిళ సంఘాలకు 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,నియోజకవర్గ అభివృద్ధికి సీఎం ను ఒప్పించి అభివృద్ధి పనులు మంజూరు చేయించిన మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజయ్య నీవు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తే కేసీఆర్ గత ఎన్నికల్లో నీకు ఎమ్మెల్యే టిక్కెట్ ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు.కమిషన్లు తీసుకుని పదవులు అమ్ముకున్న చరిత్ర నీదని మా ఎమ్మెల్యే కసియం శ్రీహరి నీలాగా కమిషన్లు తీసుకుని పదవులు అమ్ముకునే వాడు కాదని అందుకు ఉదాహణ తామేనన్నారు.తమ వద్ద పైసా కూడా తీసుకోకుండా మార్కెట్ చైర్పర్సన్ పదవి ఇవ్వడం జరిగిందన్నారు.గతంలో కేసీఆర్ నాలుగు నెలలకే రాజయ్యను ఉప ముఖ్యమంత్రి పదవినుంచి భర్తరఫ్ చేయడం జరిగింది. ఆ విషయంపై రాజయ్య తనను భర్తరఫ్ ఎందుకు చేశావని కేసీఆర్ ను ఎందుకు అడగలేదని అందులోని సీక్రెట్ ఏమిటి చెప్పాలన్నారు.టీడీపీ హయాంలో మంత్రిగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో 7 రిజర్వాయర్లకు రూపకల్పన చేసింది కడియం శ్రీహరి మాత్రమేనని ఆతరువాత వైఎస్సార్ హయాంలో రిజర్వాయర్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని ఆ సమయంలో రాజయ్య కాంగ్రెస్ పార్టీలో ఉన్న విషయాన్ని మరిచిపోయి మాట్లాపుతున్నాడని ఎద్దేవా చేశారు.కోలాటాలతో రోడ్లపై డ్యాన్సులు చేసే నీవు ఏనాడైనా కాలువల వెంట నడిచావా అని దుయ్యబట్టారు.రాజయ్యకు జాతీయ రహదారులపై కనీస అవగాహన లేదని ఎమ్మెల్యే చెబితే రహదారులు వేస్తారా అది కేంద్రం పరిధిలో ఉంటుందనే విషయం మరిచిపోవద్దని గుర్తు చేశారు. నియోజకవర్గ అభివృద్ధి కొరకే కాంగ్రెస్ పార్టీలో చేరిన మా నాయకుడు కడియంశ్రీహరి తన బిడ్డ కడియం కావ్యను ఎంపీగా బరిలో నిలబెట్టినప్పుడు నియోజకవర్గ ప్రజలు ఆశీర్వాదించి 50 వేల పైచిలుకు ఓట్ల మెజారిటీని అందించి మద్దతు తెలిపిన విషయం మరిచిపోవద్దన్నారు.ఎంపీ ఎన్నికల్లో కనబడని రాజయ్య ఇప్పుడు మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడంతో వాటిని 18 నెలల్లో పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారని పేర్కొన్నారు.ఖబడ్దార్ రాజయ్య నీ బుద్ధి మార్చుకొ చౌకబారు విమర్శలు చేస్తే తాటతీస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ అభివృద్ధి కోరుకునే వాడివైతే తగిన సలహాలు, సూచనలు ఇవ్వాలి కానీ చౌకబారు విమర్శలు చేయవద్దని హితవు పలికారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ నాగరబోయిన శ్రీరాములు,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్,కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు సింగపురం వెంకటయ్య,మాజీ సర్పంచ్ పోగుల సారంగపాణి,మాజీ ఎంపీటీసీ బూర్ల లత శంకర్,గుర్రం రాజు,మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఇనుగాల వెంకటేశ్వర రెడ్డి,జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు, కొండ వేణు,సింగపురం శ్రీనివాస్,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం కల్పించడం చారిత్రాత్మకం

### వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్

స్టేషన్ ఘనపూర్, మార్చి18,మేజర్ న్యూస్(సూర్య):రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం అవకాశం కల్పించెందుకు బిల్లును రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టడం చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీవరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ అన్నారు. స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం మాజీ సర్పంచ్ పొగుల సారంగపాణి,మాజీ ఎంపీటీసీ బూర్ల లత శంకర్ లతో కలిసి సతీష్ మాట్లాడుతూజాతీయ నేత రాహుల్ గాంధీ అజెండాను అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర మంత్రులకు ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో 42 శాతం బీసీ బిల్లును ప్రవేశపెట్టడం తెలంగాణ లోని యావత్ బీసీ సమాజంలోని భవిష్యత్తు తరాలకు బంగారు బాట వేసిందన్నారు. ఎన్నో ఏళ్ళ నుండి బీసీ కులాలకు న్యాయం జరగాలని ఎంతో మంది పోరాటం చేసి తమ జీవితాలను త్యాగం చేశారని పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి వలనే అసెంబ్లీలో 42 శాతం వాటాను కలిపిస్తూ బిల్లును అసెంబ్లీ లో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు అందుకు ప్రతిపక్ష పార్టీలు కూడా సంపూర్ణ మద్దతు ప్రకటించాయాయన్నారు. స్థానిక సంస్థల వరకే పరిమితం కాకుండా అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాల్లో బీసీలకు 50 శాతం అవకాశం కలిగే విధంగా చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీ సమాజం విజ్ఞప్తి చేస్తుందన్నారు. తమిళనాడు మాదిరిగానే ఈ బిల్లును కేంద్ర ప్రభుత్వం కూడా పరిగణనలోకి తీసుకుని రాజ్యాంగ పరమైన చిక్కులు లేకుండా 9వ షెడ్యూల్ లో సవరణలు చేసి తెలంగాణ బిసిలకు 42 శాతం వాటాని స్థానిక సంస్థల్లో, విద్యా, ఉద్యోగాల్లో కూడా అవకాశం కల్పించే విదంగా చేయాల్సిన అవసరం ఉందన్నారు. బీసీల్లో దాదాపు 130 కులాలు ఉన్నప్పటికి కొన్ని కులాలకు మాత్రమే అవకాశాలు మిగతా కులాలకు కూడా అవకాశాలు కలిపించాలని కేంద్రంలోని బీసీలకు రావాల్సిన హక్కుల కోసం చరిత్రాత్మక పదవుల కోసం గాకుండా ప్రజల్లో నిలిచిపోయే నాయకత్వం పెంపొందించుకోవాలని కోరారు.ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ నాగరబోయిన శ్రీరాములు, జిల్లా నాయకులు అంబటి కిషన్ రాజు,కొండా వేణు,మామిూడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రేపు ఉచిత కంటి పరీక్షల శిబిరం

స్టేషన్ ఘనపూర్, మార్చి18,మేజర్ న్యూస్(సూర్య): లయన్స్ క్లబ్ ఆఫ్ స్టేషన్ ఘనపూర్, లయన్స్ క్లబ్ ఆఫ్ శివునిపల్లి ఆధ్వర్యంలో శరత్ మాక్స్ విజన్, హనుమకొండ వారిచే ఉచిత కంటి పరీక్షల శిబిరం తేదీ 20 గురువారం రోజున స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని పాత గాంధీ చౌరస్తా వద్ద గల మమత హాస్పిటల్ లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించబడుతుందని క్లబ్ అధ్యక్షులు అంబటి కిషన్ రాజు,ఎండి దస్తగిరి మంగళవారం తెలిపారు.ఈ శిబిరంలో కంటిలో దుర్మాంసం పెరిగినవారికి ఉచితముగా హన్మకొండలోని శరత్ కంటి ఆసుపత్రి యందు ఆపరేషన్ చేయబడును.స్టేషన్ ఘనపూర్ నుంచి ఆసుపత్రి వారు వారి వాహనములో తీసుకొని వెళ్లి ఆపరేషన్ చేయించి రెండు రోజులు వారి ఆసుపత్రిలో ఉంచుకొని తగిన మందులు ఇచ్చి తిరిగి వారి వాహనములోనే ఘనపపూర్ వరకు పంపించడం జరుగుతుందని తెలిపారు.ఆపరేషన్ చేయించుకొను వారు తమ వెంట ఆధార్ కార్డు, ఆరోగ్యశ్రీ కార్డు అదేవిధంగా రెండు రోజులకు కావలసిన బట్టలు తీసుకొని వెళ్ళవలెననివివరించారు. ఈ అవకాశాన్న మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ హెల్త్ స్కీములు,ఆరోగ్య భద్రత (పోలీస్ డిపార్ట్మెంట్) వారికి అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ కలవారికి నగదు రహిత కంటి పరీక్షలు, ఆపరేషన్స్ కలవని,ఆరోగ్య శ్రీ పథకంలో వర్తించు అన్ని రకాల ఆపరేషన్స్ ఉచితంగా చేయబడునని ఆపరేషన్స్ అవసరమ ఉన్న వారికి ఉచిత రవాణా వసతి భోజన సౌకర్యం కలదని తెలియజేశారు.

# షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



కాటారం, మార్చి 18, మేజర్ సూర్య న్యూస్: కాటారం మం డలం దామరకుంట గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఓ ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన దుర్గం గట్టు మల్లు కుటుంబ సభ్యులు మంగళ వారం వ్యవసాయ పనుల ని మిత్తం బయటికి వెళ్లారు. అంత లోనే ఫ్రిడ్జ్ లో మంటలు చెల రేగి ఇంటికి నిప్పు అంటుకుంది. ఇంట్లో ఉన్న బీరువా సామాన్లు, వస్తువులు, తినుబండా రాలు దుస్తులు పూర్తిగా దగ్ధమయ్యాయి. గ్రామస్తులు గమనించి నీటితో మంటలను ఆర్పివేశారు. ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో గట్టుమల్లు కుటుంబం కట్టుబట్టలతో బయట ఉన్నారు. బాధితులు మాట్లాడుతూ సుమారు 5 లక్షల ఆస్తి నష్టం జరిగినట్లు తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.



# వ్యక్తిగత దూషణలు కాదు అభివృద్ధిపై వివరణ ఇవ్వండి

ఏటూరునాగారం. మార్చి 18మేజర్ న్యూస్ సూర్య: మంగళవారం రోజున మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ టౌన్ అధ్యక్షులు ఎండి ఖాజా పాష అధ్యక్షతన పత్రికా మరియు మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గడదాసు. సునీల్ కుమార్ మరియు మాజీ ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడినారు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను మరిచి ప్రజా క్షేత్రం నుండి పారిపోయి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ ప్రాంతంపై ముసలి కన్నీరు కార్చిన సీతక్క కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆమె కూడా మంత్రి అయినారు. కానీ వారు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బి ఆర్ ఎస్ ప్రభుత్వాన్ని ఎన్నో అంశాలపై ప్రశ్నించారు. వాటిని పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని లేకుంటే ప్రజా క్షేత్రంలో రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ గెలవడం కష్టం అవుతుందని 15.03.2025 నాడు పత్రిక సమావేశం పెట్టి ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవక తవకలపై మా జిల్లా పార్టీ అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మీ నరసింహ రావు పత్రికా సమావేశంలో నిలదీయడం జరిగింది. దానిని జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు దుమ్మడికాయలు దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టు లక్ష్మణ్ బాబు పై వ్యక్తి గతంగా దూషణలు చేయడం సరికాదని వారు ఖండించినారు.బీఆర్ఎస్ పార్టీ 9/2 సంవత్సరాల అధికార కాలంలో ఎంత అభివృద్ధి జరిగింది. ఎన్నో అంశాలపై ఈ ప్రాంతం ఎంత ఎదిగింది అనే దానిమీద వారు చెప్పారు బీఆర్ఎస్ పార్టీ కాలంలో టూరిజం ఎంత డెవలపుమెంట్ అయింది ఎన్ని రోడ్లు వచ్చినయో ప్రతి గ్రామం నుండి మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం మరియు మండలాల నుండి మండలాల వరకు డబల్ రోడ్లు ప్రతి గ్రామంలో రోడ్లు నీటి సౌకర్యం 24 గంటల కరెంటు రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించారని14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనల ప్రజలకు ఒరిగింది ఏమి లేదని వారు విమర్శించారు. కాంగ్రెస్ వాళ్లు నైతిక విలువలు మరిచి వ్యక్తిగత దూషణలుచేస్తే మేము కూడా అంతకంటే రెట్టింపు స్థాయిలో దూషణలు చేస్తామని మీరు భరించలేరని మీరు ఎన్ని నటన కార్యక్రమాలు చేసి ఎన్ని నాటకాలు ఆడి మీరు ఏ స్టేజికి నుంచి ఏ స్టేజ్ కి వచ్చారో తెలంగాణ ప్రజలందరికీ తెలుసునని ఇప్పటికైనా మీరు పద్ధతులు మార్చుకోకుంటే ప్రజా అగ్రహానికి గురికాక తప్పదని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి,తాడూరి రఘు, పి.ఎ.సి.ఎస్. చైర్మన్ కూనూర్ అశోక్ గౌడ్ ,మాదరి రామయ్య, దన్నపునేని కిరణ్, దొడ్డ కృష్ణ, కుమ్మరి చంద్రబాబు, ఈసం రామ్మూర్తి,జాడి భోజరావు, సప్పిడి రామ్ నరసయ్య, ఎండి వాలీ బాబా,కావేరి చిన్నికృష్ణ,దేవులపల్లి సమ్మయ్య,కాళ్ల రామకృష్ణ, గ్యారే ఆనందు,మాధరి రాంబాబు,ఆతుకూరి రాంబాబు,బట్టు రమేష్, చాపెల్లి చంద్రమౌళి, వావిలాల ముత్తయ్య, నాగసాగర్, ఎండి ఖలీల్,కొండగుర్ల తిరుపతి,బాసాని శేఖర్, దేపాక శ్రీరాములు, నారా ప్రశాంత్,ఆకునూరి యశ్వంతు,నునావత్ భరత్,వావిలాల కిషోర్, భాష శరత్,కటుకూరి రాకేష్ రాము,రంజిత్,వంశీ,తాళ్ల పెల్లి మోహన్,పాలకుర్తి విజయ్, బట్టు కొమురయ్య, ఉప్పల బాలకృష్ణ,హరిరాజు,అంతటి సతీష్,సోదారి రమేష్, జూపాక నవీన్,వావిలాల రామ్ నర్సయ్య బూర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.





# మెగా కంటి వైద్య శిబిరం

**ఉచిత కంటి పరీక్షలు, సర్జరీ సద్వినియోగం చేసుకోగలరు**

**సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్**



ఏటూరునాగారం.మార్చి 18మేజర్ న్యూస్ సూర్య : ఏటూరునాగారం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయ ఆధ్వర్యంలో శంకర ఐ హాస్పిటల్ వారి సహకారంతో ఐదవ విడత ఉచిత కంటి పరీక్షలు మరియు సర్జరీ మార్చి 20గురువారం రోజున నిర్వహించడం జరుగుతుంది అని దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ మాట్లాడుతూ ఏటూరునాగారం సబ్ డివిజన్ పరదిలో కంటి సమస్యలతో బాధపడుతున్నారని సర్జరీ చేయించుకోవాలంటే ఆర్థిక స్తోమత కూడా ఇబ్బందిగా ఉందని శంకర ఐ హాస్పిటల్ సహకారంతో ఏ ఒక్క రూపాయి లేకుండానే ఇప్పటికే మూడు విడుతలగా 160 మందికి కంటి సర్జరీ చేపించడం జరిగిందని ఈ ప్రాంత ప్రజలు కంటి సమస్యలతో ఉండవద్దని కంటికి రెప్పలా కాపాడుకోవడమే మా లక్ష్యాన్ని అందుకే ప్రతి నెల మూడో గురువారం భోజన వసతి కల్పించి కంటి పరీక్షలు నిర్వహించి శంకర ఐ హాస్పిటల్ వారి ప్రత్యేక బస్సులో హైదరాబాద్ కు తరలించి మర్సటి రోజు సర్జరీ చేపించి మళ్లీ వారి గమ్యస్థానాలకు చేర్చే బాధ్యత కూడా తీసుకున్నామని ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చిందుకూరి వెంకట్రావు, బచ్చు సతీష్ కుమార్, పర్వతాల కుమార్, చింతలపల్లి మైనర్ బాబు,కడివెండి నరసింహ చారి, అటిక సతీష్, ఎగ్గడి జగదీష్, ఆకుల వెంకటరామ నరసయ్య, కోడం ప్రశాంత్,వావిలాల గౌరయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ వ్యాధి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలి

## సీడీపీవో ప్రేమలత

ఏటూరునాగారం. మార్చి 18.మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సహకారంతో నెహ్రూ యువ కేంద్ర వరంగల్ సౌజన్యంతో కస్తూరిబాయి మహిళామండలి ఆధ్వర్యంలో ఏటూరునాగారం డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో యువతకు లైంగిక వ్యాధులపై అవగాహన సమావేశం జరిగింది. మొదటగా అతిధులు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి రేణుక అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ ప్రేమలత మాట్లాడుతూ నేటి ఆధునిక సమాజం లో యువత విలువలతో కూడిన జీవితాన్ని పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రేమ, వ్యామోహం మాటున యువత చెడు దారిలో పయనించకుండా నిగ్రహాశక్తిని పెంపొందించుకొని జీవితంలో స్థిరపడిన తర్వాతనే వివాహం చేసుకొని జీవిత భాగస్వామితో మాత్రమే ఆనందంగా జీవించాలని, లేకుంటే అపరిచితులతో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎయిడ్స్ వ్యాధికి గురయ్యే ప్రమాదం పొంచి ఉందని హితవుపలికారు. భారతదేశ భవిష్యత్తు యువత పైనే ఉందని, యువత శారీరక సుఖాల కోసం పెడత్రోవ పట్టకుండా, లైంగిక విషయాల పట్ల అవగాహన పెంచుకొని, సన్మార్గంలో ప్రయాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం విశిష్ట అతిధిగా విచ్చేసిన నెహ్రూ యువ కేంద్ర వరంగల్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ చింతల మాట్లాడుతూ శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండి, ఆరోగ్యవంతమైన సమాజం కోసం యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ రిసోర్స్ పర్సన్ గా కే జ్యోతి హాజరై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాప్తి మార్గాలు, దాని నివారణ కొరకు పాటించాల్సిన జాగ్రత్తలు వివరించారు. అదేవిధంగా హెచ్ఐవి వ్యాధిగ్రస్తుల పట్ల సమాజం చులకన భావంతో చూడకుండా వారికి ఆత్మీయతను పంచాలని పిలుపునిచ్చారు. మరో రిసోర్స్ పర్సన్ డా. ఆకులపెల్లి మధు ఈ కార్యక్రమం లో పాల్గొన్న యువతకు వివిధ అంశాల పైన అవగాహన కల్పించారు. వివిధ సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కస్తూరిబా మహిళా మండలి అధ్యక్షురాలు శ్రీమతి కొమరగిరి సామ్రాజ్యం, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ప్రోగ్రాం డా. సిహెచ్ వెంకటయ్య, ఐటీడీఏ నుండి స్పోర్ట్స్ ఆఫీసర్ శ్యామలత, అడ్వకేట్ బానోత్ మహేందర్, జిల్లా బాలల పరిరక్షణ విభాగము నుండి, ప్రొటెక్షన్ ఆఫీసర్, ఎన్.హరికృష్ణ, ఓ ఆర్ డబ్ల్యూ (ఎం) బి. రాజు, ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల అధ్యాపకుల బృందం పాల్గొన్నారు . అనంతరం వివిధ యువజన సంఘాల నుండి విచ్చేసిన బాధ్యులకు, కార్యక్రమంలో పాల్గొన్న యువతకు సర్టిఫికెట్లు అందజేశారు.





# బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాన ఇవ్వాలి

## మార్పులు , చేర్పులు చేసుకునేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలి: పరకాల ఆర్డిఓ కె. నారాయణ



పరకాల, మార్చి 18, మేజర్ న్యూస్ సూర్య: ఓటర్ల జాబితాలో నూతన ఓటర్ల మార్పులు, చేర్పులు , ఒక నియోజకవర్గం లో నుంచి మరోక నియోజ కవర్గ మార్పులు చేర్పులు , చిరునామా మార్పిడి దరఖాస్తులు చేసుకునే విధంగా బిఎల్ ఓ ల వద్ద నమోద చేససుకునేందుకు రాజకీయ పార్టీ ప్రతిని ధులు సహ కరించాలని పరకాల ఆర్డిఓ కె. నారాయణ కోరారు. మంగళవారం పరకాల ఆర్డిఓ కార్యాలయంలో పరకాల ఆర్డిఓ కె. నారాయణ పరకాల నియోజకవర్గ ఓటరు జాబితా ఫారం 6, 7,8 ల సవరణ పై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహిం చారు. గత ఎలక్షన్ లో పోటీ చేసిన అభ్యర్థుల యొక్క వ్యయ నివేదికలకు సంబంధించిన వివరాలు తెలిపారు. వాటిలో ఉన్న అభ్యర్థుల ఖాతాల ప్రకారం గా అన్నింటి లెక్కల ను వెల్లడించారు. బూత్ లెవెల్ ఏజెంట్ల జాబితాను ఇవ్వాలని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి రాజకీయ పార్టీల ప్రతినిధుల అభ్యంతరాలు తెలుపడంతో పాటు పలు సూచనలు చేశారు.

సమావేశంలో అసిస్టెంట్ ఓటర్ నమోదు అధికారి తోట విజయలక్ష్మీ, ఎన్నికల విభాగం నాయబ్ తహశీల్దార్ జి . సూర్య ప్రకాశ్ , ఎన్నికల సినియర్ సహాయకులు ఎస్, భద్రయ్య, వి విధ రాజకీయ పార్టీల ప్రతినిధులు , తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ ఆర్ ఏ ఇవ్వాలని మున్సిపల్ కార్యాలయంలో వినతిపత్రం అందెజేత

స్టేషన్ ఘనపూర్,మార్చి18, మేజర్ న్యూస్ (సూర్య): స్టేషన్ ఘన్ పూర్ మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న ప్రభు త్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు13 శాతం హెచ్ ఆర్ ఏ ఇవ్వాలని టియస్ యూటిఎఫ్ జిల్లా కోశాధికారి చిక్కుడు శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా మంగళ వారం శ్రీనివాస్ మండల అధ్యక్షుడు కె.రాజుతో కలిసి మున్సిపల్ కా ర్యాల యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ స్టేషన్ ఘనపూర్ ను ప్రభుత్వం మున్సి పాలిటీగా మార్చినందున ఎనమిది కిలోమీటర్ల పరిధి లోని గ్రామాలలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు 13 శాతం హెచ్.ఆర్. ఎ. మంజూరు చేయాలని ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో పి.రాజు ,రాము, పూర్ణచందర్ పాల్గొన్నారు

### సీఎం రేవంత్ రెడ్డి బీసీల గుండెల్లో

## చిరస్థాయిగా నిలిచిపోతారు

**టీపీసీసీ ఓబీసీ సెల్ రాష్ట్ర సమన్వయ కర్త తాళ్లపెల్లి దామోదర్ గౌడ్**



రేగొండ,మార్చి 18,మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం శాసనసభలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెట్టి ఆమోదింప చేయడం చరిత్రాత్మ కమని, సీఎం రేవంత్ రెడ్డి బీసీ ప్రజల గుండెల్లో చిర స్థాయిగా నిలిచిపోతారని మంగళ వారం టిపిసిసి ఓబీసీ సెల్ రాష్ట్ర సమన్వయ కర్త తాళ్లపెల్లి దామో దర్ గౌడ్ తెలిపారు. ఈ మేరకు దామోదర్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా బీసీ నిరుద్యోగులకు మేలు కలుగుతుందని, ఈ పథకాన్ని బీసీ నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా బీసీల కల సాకారం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజక వర్గ ప్రజలకు అన్ని వేళలా వెన్నంటి ఉంటున్న భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణ రావు లకు దామోదర్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య) : స్నేహమంటే సుఖ సంతోషాలతో పాటు కష్టాల్లో కూడా మేమున్నామని భరోసా కల్పించడమే స్నేహానికి నిర్వచనం అని నిరూపించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులు మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన తోటి ఆటో డ్రైవర్ ఇట్టవెన నవీన్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు తోటి మిత్రులందరు కలిసి మంగళవారం వారి కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇట్టవేన నవీన్ కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందజేసిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, మార్గ కమలాకర్, కార్యవర్గ సభ్యులు,తోటి డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగ యువతకు భరోసా

కాటారం, మార్చి 18 , మేజర్ సూర్య న్యూస్: తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాజీవ్ యువ వికాస పథకాన్ని ప్రారంభించడం తో కాటారం మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమనూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి అసెంబ్లీలో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ గా, ప్రస్తుత ఐటీ పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మ్యానిఫెస్టోలో పొందుపరిచిన హామీల్లో ఒకటైన నిరుద్యోగ యువకులకు చేయూత అందించాలనే అంశంలో, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేనప్పటికి ఇచ్చిన మాటకు కట్టుబడి ఈరోజు తెలంగాణ శాసనసభలో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించారని అన్నారు. రాజీవ్ యువవికాశం పథకం క్రింద 3 లక్షల రూపాయలతో నిరుద్యోగ యువకులకు స్వయం ఉపాధి కల్పన ముఖ్య ఉద్దేశ్యం గా పథకాన్ని ప్రారంభించారని వివరించారు. మూడు క్యాటగిరిలలో లబ్ధిదారుల ఎంపిక చేస్తారని అన్నారు. మొదటి కేటగిరి కింద లక్ష రూపాయలు రుణం ఇచ్చి 80 శాతం రాయితీ కల్పిస్తారని పేర్కొన్నారు. రెండవ కేటగిరి కింద రెండు లక్షల రూ. రుణం ఇచ్చి 70 శాతం రాయితీ



ఇస్తారని, మూడవ కేటగిరి కింద మూడు లక్షల రూ. రుణం ఇచ్చి 60 శాతం రాయితీ ఇస్తారని వెల్లడించారు. ఈ రుణాలు పొందడానికి ఎస్ సి, ఎస్ టి, బి సి, మైనారిటీ నిరుద్యోగ యువకులు అర్హులని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతగా 4200 మంది నిరుద్యోగ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం అందిస్తారని వెల్లడించారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఐదు లక్షల మందికి లబ్ది పొందేల, 6 వేల కోట్ల రూ. నిధులను విడుదల చేశారని పేర్కొన్నారు. దరఖాస్తుల ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క మల్లు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లతో పాటు మంత్రివర్గం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తులను స్వీకరిస్తారని, దరఖాస్తుల పరిశీలన ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు జరుగుతుందని. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో నిరుద్యోగ యువకులకు లోన్లు ఇవ్వక యువశక్తి నిర్వీర్యం చేయడంతో అనేకమంది నిరుద్యోగ యువకులకు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు అనేకంగా జరిగాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దుర్గం రాజబాబు, నీలాల సమ్మయ్య, ఇనుగాల లింగయ్య, చిట్యాల చెందు, సాగర్, దామర వేణు, రాజు, సుధాకర్, మల్లయ్య, టాని, సుదర్శన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

## “పది” విద్యార్థులకు పరీక్షా సామాగ్రిని అందించిన దేశెట్టి బ్రదర్స్



పెద్దవంగర, మార్చి 18, (సూర్య న్యూస్)పెద్దవంగర మండలంలోని చిట్యాల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించగా ఈ సందర్భంగా దేశెట్టి బ్రదర్స్(ప్రశాంత్, వెంకటేష్) 35 విద్యార్థిని విద్యార్థులకు 3000 రూపాయల విలువగల పరీక్షా సామాగ్రిని అందించారు. ఈ సందర్భంగా దేశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత ఫలితాలను సాధించి, తల్లిదండ్రులకు గ్రామానికి పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ్ కుమార్, రమేష్, ఉపాధ్యాయులు, విద్యార్థుని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కళ్లజోళ్లు



మరిపెడ,మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య):ఆర్.బి.ఎస్.కే రాష్ట్రీయ బాల స్వస్థ కార్యక్రమం ఆధ్వర్యంలో మరిపెడ మండలంలోని ప్రభుత్వ,గురుకుల పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న 8,9,10 వ తరగతి విద్యార్థులకు గత నెలలో కంటి పరీక్షలు చేయడం జరిగిందని,దృష్టి లోపం ఉన్న సోషల్ వెల్ఫేర్ గురుకుల విద్యార్థులకు మంగళవారం కళ్ల జోళ్లు అందించినట్లు మరిపెడ పీహెచ్ సీ వైద్యాధికారి డా. గుగులోతు రవి అన్నారు. అదేవిదంగా మోడల్ స్కూల్, మరిపెడ బాలుర పాఠశాలలో,కేజీబీవీల లో మొత్తం 22 మంది విద్యార్థుల కు కంటి అద్దాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ సి ఓ స్వరూప,డాక్టర్ సౌజన్య, డాక్టర్ వెంకన్న, ప్రిన్సిపాల్ దయాకర్,ఏఎన్ఎం కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



మరిపెడ,మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలం కోట్యా తండా గ్రామ పంచాయితీ పరిధిలోని చౌల తండాకు చెందిన తేజావత్ శ్రావణికి రూ.60 వేల విలువైన సీఎం రిలీఫ్ చెక్కును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీర్ రెడ్డి చేతుల మీదుగా మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్,మండల సీనియర్ నాయకులు భూక్యా వెంకన్న,నాయకులు గండి వీరభద్రం,తేజావత్ నాగు,తేజావత్ లింగన్న,తొట్టి గౌతం తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోదం చారిత్రాత్మకం





**-బీసీలకిచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ పార్టీ**

**-సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాకులు కాల్చిన కాంగ్రెస్ శ్రేణులు**

**-బిల్లు ఆమోదంతో మిన్నంటిన సంబురాలు**

**-పార్లమెంటులో చట్టం చెయ్యాల్సిన బాధ్యత బిజెపిదే**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,బిసి సంక్షేమ సంఘం రాష్టకార్యదర్శి శంతన్ రామరాజు**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,మార్చి18,మేజర్ న్యూస్ (సూర్య): 42శాతం బీసీ బిల్లు అసెంబ్లీ ఆమోదం పొందడంచరిత్రాత్మక ఘట్టమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. సోమవారం బిసి సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడంతో స్థానిక అంబెడ్కర్ సెంటర్లో శంతన్ రామరాజు నాయకత్వంలోమహబూబాబాద్ కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు అంబరాన్నంటాయి. ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం అనంతరం టపాసులు కాల్చి తమ ఆనందం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కామారెడ్డి సభలో రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినమాట నిలబెట్టుకుందని సంతోషం వ్యక్తంచేశారు. దేశంలో ఎక్కడాలేని విధంగా బీసీ కులగణన చేసి స్థానిక సంస్థల్లో వాటా పెంచుతూ విద్య, ఉపాధి,పదోన్నతుల్లో బీసీలు ఎదుర్కొంటున్న అసమానతలు రూపుమాపిన ఘనత కాంగ్రెస్ పార్టీదని కొనియాడారు. అసెంబ్లీ వేదికగా బీసీ బిల్లును ఆమోదింపజేసిన కాంగ్రెస్ పార్టీకి ప్రతి బీసీ రుణపడి ఉంటారని ఆకాంక్షించారు. బిసి బిల్లును అసెంబ్లీ ఆమోదించి నట్టుగానే పార్లమెంటులో చట్టం చెయ్యాల్సిన బాధ్యత బీజేపీదేనని అన్నారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షాలైన బిఆరెస్, బిజెపి, వామపక్షాలు కేంద్రంపై వత్తిడితెచ్చి లోక్ సభలో బిసిబిల్లును ఆమోదించే భాధ్యతను ఎత్తుకోవాలని డిమాండ్ చేశారు. ఏదేమైనా బిసిబిల్లు ఆమోదం పొందడం బీసీల భవిష్యత్తుకు భరోసా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖామాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు ఎమ్మెల్యే డా. బి.మురళీ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు. మిఠాయిలు పంచి సంబురాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కదిరే సురేందర్, మహ్మద్ నాసర్, గుగులోత్ రాములు నాయక్, రామరాజు ప్రవీణ్,టౌన్ మహిళా అధ్యక్షురాలు ఆనంతుల రాజమ్మ,బొమ్మరాజు కుమారస్వామి, సోమారపు వీరస్వామి, విద్యార్థి సంఘనేత సోమన్న, లింగోజు సరస్వతి, గోనె శ్యామ్ రావు, లక్ష్మి నర్సింహారావు, రాపాక పద్మ, ఆవేత్ కుమార్ పటేల్, కొండి సాయికిరణ్ నేత, మార్గం శైలు సురేష్, గుగులోత్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్ అమలు చారిత్రాత్మకం

**- కేంద్రం బీసీల రిజర్వేషన్ చట్టబద్ధత కల్పించాలి**

**- కాంగ్రెస్ తోనే అన్ని వర్గాలకు న్యాయం**

**- జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,మండలధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి**

**- సీఎం,డిప్యూటీ సీఎం, ప్రభుత్వ విప్ రాంచంద్రునాయక్ చిత్రపటానికి క్షీరాభిషేకం**



మరిపెడ,మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య):అసెంబ్లీ,శాసన మండలిలో బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై బిల్లు పెట్టి ఆమోదింపజేయటం చారిత్రక ఘట్టమని,కేంద్రం కూడా కుల గణన చేసి బీసీలకు రావాల్సిన ప్రాధాన్యత కల్పించేందుకు ముందుకురావాలని కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరా రెడ్డి అన్నారు. అసెంబ్లీలో బీసీలకు 42శాతం కల్పించే బిల్లు పాసైన సందర్భంగా అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ చిత్ర పటాలకు మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహం వద్ద క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజాస్వామ్యబద్ధంగా పాలన కొనసాగిస్తుందని,ప్రజా హితమే ధ్యేయంగా అన్ని వర్గాల ప్రజలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తోందన్నారు. రానున్న రోజుల్లో ప్రజలకు మరింత మేలు చేకూరేలా సంక్షేమాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు,మండల నాయకుడు బోర గంగయ్య, మైనార్టీ నాయకులు మహమ్మద్ అప్సర్,మాజీ ఎంపీటీసీ ఉప్పలయ్య,గడ్డం వెంకట్ రెడ్డి,కొండం దశరథ, మాలోతు బికు నాయక్, అల్వాల ఉపేందర్,గంధసిరి బిక్షపతి,బుచ్చిబాబు,శరత్, కొండయ్య,భూక్య వెంకన్న, గౌతం,లింగన్న,కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు సోషల్ మీడియా కన్వీనర్ నరేష్, యూత్ ఉపాధ్యక్షులు సురేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

# మాదిగల రిజర్వేషన్ బిల్లులోని లోపాలను సవరించాలి



ధర్మసాగర్ మార్చి 18 ( మేజర్ న్యూస్) రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఎమ్మార్పీఎస్ ఏబిసిడి వర్గీకరణ కోసమే భక్త నివేదిక ప్రకారం లోపాలను సరిచేసి మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మెస్పీ నాయకులు డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న పదవరోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా నాయకులు శ్రీనివాస్, శాంతి కుమారులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చెడ్డ పద్ధతి కల్పించడంలో భాగంగా జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు 11% కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకల ఫలితాలను ప్రభుత్వం తక్షణమే మెలిపివేసి వర్గీకరణ ద్వారా మాత్రమే ఉద్యోగాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ప్రశాంత్, శంషుద్దీన్, బాబు, రాజు, మండల నాయకులు సింగారపు పవన్ ,గంగారపు చిన్ని, జనార్ధన్ ,కొమురయ్య

### రానునాయక్ స్ఫూర్తితో యువత ఉద్యమించాలి

– తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్)



మరిపెడ,మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండలంలోని గుండెపుడి తండాలో తెలంగాణ గిరిజన సంఘం సమావేశం బానోత్ రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి గిరిజన సంఘం మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య హరినాయక్ పాల్గొని మాట్లాడుతూ నేటి యువత రాను నాయక్ స్ఫూర్తితో ఉద్యమాలలో పాల్గొని గిరిజనుల హక్కుల కోసం,ప్రజా వ్యతిరేక విధానాలకు తిప్పి కొట్టే విధంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం, భూస్వాములు,పెత్తందారుల దౌర్జన్యాలు,ఆగడాలకు వ్యతిరేకంగా విరోచిత పోరాటం చేసి గడగడ లాడించిన పోరాట యోధుడు రాను నాయక్ అని అన్నారు. మార్చి 20న రాను నాయక్ వర్ధంతిని జిల్లా వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలతో పాటు తండాలలో ఘనంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు గుగులోతు శంకర్ నాయక్, ధరావత్ రమేష్ నాయక్, అశోక్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుటుంబం సందర్శించిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి





ధర్మసాగర్ మార్చి 18 (మేజర్ న్యూస్) హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ఏలకుర్తి గ్రామానికి చెందిన పిఎసిఎస్ మాజీ చైర్మన్ కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ రాజశేఖర్ రెడ్డి మంగళవారం సందర్శించారు. వీరన్న కుమారుడైన నవీన్ కుమార్ గుండెపోటుతో మృతి చెందిన విషయం తెలుసుకొనిడాక్టర్ పల్ల రాజేశ్వర్ రెడ్డి హుటాహుటిన నవీన్ కుమార్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.

## బీసీ బిల్లుకు ఆమోదం తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం.**

**మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్.**

నర్సింహులపేట మార్చి 18 సూర్యా మేజర్ న్యూస్. బీసీ రిజర్వేషన్ల సాధనకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఏడాదిలోగా బీసీ రిజర్వేషన్లతో పాటు ఎస్సీ వర్గీకరణను పూర్తి చేస్తామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ అన్నారు. మంగళవారం అసెంబ్లీలో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చర్చ జరిపిన సందర్భంగా 42 శాతానికి ఆమోదం తెలిపిన అసెంబ్లీ లో ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభాకర్ ఉపముఖ్యమంత్రి బట్టి డోర్నకల్ నియోజకవర్గ శాసనసభ్యులు రామచంద్రనాయక్ చిత్రపటాలకు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల చౌరస్తాలో కార్యకర్తలతో కలిసి రమేష్ పాల్గొని పాలభిషేకం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే బీసీ రిజర్వేషన్లు 42 శాతానికి పెంచుతామని రాహుల్ గాంధీ ఆనాడు హామీ ఇచ్చారు. మేం బాధ్యతలు చేపట్టగానే 4 ఫిబ్రవరి 2024 లో బీసీ కులగణన ప్రక్రియను మొదలు పెట్టాం. కులసర్వేలో పాల్గొన్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సమాజం బలహీన వర్గాలకు రిజర్వేషన్ల విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నారని సందేశం ఈ సభ ద్వారా పంపించాలనుకున్నాం. ఇందుకు సహకరిస్తున్న అందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు 37 శాతానికి పెంచాలని గత ప్రభుత్వం గవర్నర్ కు ప్రతిపాదన పంపించింది. బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచేందుకు గత ప్రభుత్వం గవర్నర్ కు పంపిన ప్రతిపాదనను ఉపసంహరించుకుని కొత్త ప్రతిపాదన పంపించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు రామకృష్ణ,గ్రామ కార్యదర్శి దోమల యాదగిరి, జిల్లా యువజన నాయకులు చిర్ర సతీష్ గౌడ్,యూత్ కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రామకృష్ణ, మండల యూత్ ఉపాధ్యక్షులు నాగబల్లి ముఖేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు మహబూబ్ ఖాన్, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు అలవాల శ్రీనివాస్, ఎరనాగి రమేష్, కొంపెల్లి యకయ్య, దూరు యాకయ్య, ఎర్ర రవి, పెద్ద నముల యకన్న, రావుల యాకన్న, రాములు,సురబోయిన మల్లయ్య,ఐలయ్య,మధు, ఉప్పలయ్య,వెంకన్న,అనీల్, మల్లయ్య,రమేష్,తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవం





కేసముద్రం, మార్చి 18, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం స్టేషన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు, పాఠశాల వార్షికోత్సవము నిర్వహించారు. వీడ్కోలు సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యా యులు బి.రాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులను ఉపాధ్యా యులు తమ పిల్లలుగా భావించి వారికి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత స్థానంలో నిలపడం కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని, దాన్ని విద్యార్థులు సక్రమంగా ఉపయోగించుకుని ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని అన్నారు. విద్యార్థి అభివృద్ధి ఉపాధ్యాయుని విజయానికి సంకేతం...మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి..విద్యార్థి అభివృద్ధి ఉపాధ్యాయుని విజయానికి సంకేతం అని కేసముద్రం మండల విద్యాశాఖ అధికారి కాలేరు యాదగిరి అన్నారు. మంగళవారంమధ్యాహ్నం పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవానికి మండల విద్యాధికారి కాలేరు యాదగిరి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. కేసముద్రం స్టేషన్ ఉన్నత పాఠశాల పీఎం శ్రీ కి ఎంపికైన పాఠశాల కాబట్టి పాఠశాలలో వార్షికోత్సవం జరుగుతుందని ఇది ప్రతి విద్యార్థి గుర్తించుకోదగిన విషయమని,విద్యార్థులు పాఠశాలలో ఉన్నటువంటి వనరులను సక్రమంగా ఉపయోగించుకొని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థి అభివృద్ధి ఉపాధ్యాయుని యొక్క విజయానికి సంకేతమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను అలరించాయి. కార్యక్రమానికి అతిథిగా హాజరైన ప్రాంతీయత అథారిటీ సభ్యులు రావుల మురళి మాట్లాడుతూ.. పాఠశాలకు కావలసిన మరుగుదొడ్లు,మూత్ర శాలలను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, తప్పనిసరిగా వాటిని పాఠశాలలో నిర్మించేలాగా ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ కార్య క్రమానికి అతిథులుగా హాజరైన తాళ్ల పూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ... విద్యార్థులు తమ లక్ష్యసాధనకు నిరంతరం కృషి చేయాలని,లక్ష్యాన్ని సాధించి తల్లిదండ్రుల కలలు సాకారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పొలేపాక నాగరాజు, యువ కులు,గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి

## సోమశేఖర్ పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



ధర్మసాగర్ మార్చి 18 (మేజర్ న్యూస్)ఉపాధ్యాయులకు దీర్ఘకాలికంగా ఉన్న బకాయిల బిల్లులను తక్షణమే చెల్లించాలని నల్గొండ వరంగల్ ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలకపల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం మలకపల్లి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో సాంఘిక సాంఘిక శాస్త్రం బోధించే ఉపాధ్యాయులు సోమశేఖర్ పదవీ విరమణ మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరి అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ అలుగువెల్లి నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు తక్షణ చెల్లించాలని కోరారు. పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుల రిటైర్మెంట్ ప్రయోజనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ప్రభుత్వం బిఎల్ అడగవద్దు పిఆర్సి అడగొద్దు అనడం సమంజాసం కాదని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చావ రవి మాట్లాడుతూ పిఆర్సి నివేదిక తెప్పించుకొని నివేదిక అనుకూలంగా అంశాలను పరిశీలించి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం పిఆర్సి మూడు సంవత్సరాలుగా ఆలస్యం చేయడంతో ఉపాధ్యాయుల ఆర్థికంగా ఎంతో నష్టపోయారని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ దంపతులను 42 సంవత్సరాలుగా ఉపాధ్యాయ బోధన వృత్తి పూర్తి చేసి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా ఆయన కృషిని పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీఎస్ ఉపాధ్యక్షులు జంగయ్య, రెసిడెన్షియల్ టీచర్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు రవి చందర్, టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి ఉమ్మడి జిల్లా బాధ్యులు సిహెచ్ రవీందర్ రాజు, పందెం రాజు తాటికాయల కుమార్, సుజన్ ప్రసాద్ రావు, మురళీకృష్ణ ,యాకూబ్ చంద్ర శేఖర్ రావు ,జ్యోతి ,అన్నదేవి, బద్దం వెంకటరెడ్డి ,పాక శ్రీనివాస్, కుమార్ స్వామి, మెరుగు ప్రసన్న ఆనంద్ ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టు మృతదేహానికి నివాళులర్పించిన డా. గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.



నర్సంపేట మార్చి 18, మేజర్ న్యూస్ (సూర్య):ఖానాపురం మండల ఈనాడు సీనియర్ జర్నలిస్టు చలిగంటి కొమురయ్య మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందగా నర్సంపేట పట్టణంలోని వారి ఇంటి నివాసం వద్ద భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బీజేపీ నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్,నర్సంపేట రూరల్ అధ్యక్షులు తనుగుల అంబేద్కర్, ఖానాపురం మండల పార్టీ అధ్యక్షులు రాధారపు అశోక్,బీజేవైఎం నియోజకవర్గ నాయకులు జూలూరి మనీష్ గౌడ్, జిల్లా ఎస్టి మోర్చా నాయకులు బానోత్ రమేష్ నాయక్, మహిళ మోర్చా జిల్లా నాయకులు సూత్రపు సరిత, పట్టణ బీజేపీ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు అండగా నేనున్నా,,





## పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన ఝాన్సీ రెడ్డి,,

పెద్దవంగర, మార్చి 18, (సూర్య న్యూస్)బాధిత కుటుంబాలకు అండగా నేనున్నానని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు.. మంగళవారం మండలంలోని పోచారం గ్రామానికి చెందిన దుస్తరి ఈశ్వరయ్య(75) మరణించినందున వారి కుటుంబ సభ్యులను, మద్దెల సోమక్క(70) మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, మరియు కాలేరు కరుణాకర్ భార్య అనారోగ్యం కారణంగా వారిని పరామర్శించారు, వీరితోపాటు చిన్నవంగర, పెద్దవంగర, గ్రామాలలో బాధిత కుటుంబాలను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల ఇన్చార్జి విజయపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు రంగు మురళి, మండల యూత్ అధ్యక్షుడు హరికృష్ణ, నాయకులు వెంకటయ్య, దంతాలపల్లి ఉపేందర్, యాకయ్య, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



పెద్దవంగర, మార్చి 18, (సూర్య న్యూస్)పెద్దవంగర జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో వీడ్కోలు సమావేశం జరిగింది. మంగళవారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎంపీడీవో వేణుమాధవ్ పాల్గొని మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులకు బేస్మెంట్ లాంటిదని ప్రతి ఒక్క విద్యార్థి మంచి మార్కులు సాధించి మండలానికి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తేవాలని విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ స్వాతి, ఉపాధ్యాయులు అంజయ్య, పాష, రమేష్, హైమ, రాజలింగం, సదయ్య, గౌరీ శంకర్, ముఖేష్, శ్రీధర్, సారయ్య, సత్యం, కర్ణాకర్, ప్రభాకర్, సువర్ణ, కరుణ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్





హసన్పర్తి, మార్చి 18, మేజర్ న్యూస్ (సూర్య).హసన్ పర్తి ఎర్రగట్టు దేవస్థానం శ్రీ వెంకటేశ్వర సామివారిని మంగళవారం బిజెపి రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ మాజీ వర్ధన్నపేట ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బిజెపి రాష్ట్ర కార్యదర్శి 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్లు దర్శించుకొని అన్న విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం పార్థసారదాచార్యులు ఆరుట్ల శ్రీనివాసాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, రైల్వే బోర్డు మెంబర్స్ దాసరి రాజు, మేకల హరి శంకర్, హసన్పర్తి మండల అధ్యక్షులు మారం తిరుపతి, ఎర్రగట్టు దేవస్థానం మాజీ చైర్మన్ పెద్దమ్మ శ్రీనివాస్, 55వ డివిజన్ అధ్యక్షులు పప్పుల రమేష్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మట్టెడ సుమన్, వెలిగేటి తిరుపతిరెడ్డి, కుంబర్కర్ సాయి, ఎర్రగట్టు దేవస్థానం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాచేసిన ఐదుగురిపైకేసు నమోదు ఎస్సై రమేష్ బాబు




నెల్లికుదురుమార్చి18 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ అనుమతులు లేనిఅక్రమ ఇసుక రవాణాచేస్తే ఊరుకునేది లేదనిఎస్సై రమేష్ బాబు అన్నారు.మంగళవారంఎస్సై మాట్లాడుతూ మండలంలోని మునీగలవీడు శివారుఆకేరువాగు నుండిగ్రామంలోకిఅక్రమంగాఇసుకతరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకుఅక్రమ ఇసుక రవాణా చేసిన ఐదుగురు వ్యక్తులు ఐతే మురళి,బానోతు నరసింహ,ఎండి సైదులు,గద్దల యాకయ్య,ఎండి యాకూబ్ లపైకేసు నమోదు చేసామని,ఇసుక తరలిస్తున్నమూడు ట్రాక్టర్లనుసీజ్ చేయడం జరిగిందని తెలిపారు .

## మాజీ సర్పంచ్ రమాదేవిని పరామర్శించిన చల్లా...



పరకాల రూరల్ మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య:పరకాల మండలం అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ శాతరాసి రమాదేవి కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతుండగా మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి వారిని పరామర్శించారు.ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారు బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ బండి సారంగపాణి జిల్లా నాయకులు ప్రకాష్ రావు మండల బిఆర్ఎస్ నాయకులు అశోక్, యూత్ అధ్యక్షులు సనత్ మరియు కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



కొత్తపల్లిగోరి(రేగొండ),మార్చి 18,మేజర్ న్యూస్(సూర్య) : స్నేహమంటే సుఖ సంతోషాలతో పాటు కష్టాల్లో కూడా మేమున్నామని భరోసా కల్పించడమే స్నేహానికి నిర్వచనం అని నిరూపించారు. బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులు మండలంలోని వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన తోటి ఆటో డ్రైవర్ ఇట్టవెన నవీన్ తండ్రి ఇటీవల మృతి చెందాడు. ఈ మేరకు తోటి మిత్రులందరు కలిసి మంగళవారం వారి కుటుంబానికి రూ.20,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఇట్టవేన నవీన్ కుటుంబ సభ్యులు ఆర్థిక సాయం అందజేసిన మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రెసిడెంట్ పోతిరెడ్డి సాంబయ్య, వైస్ ప్రెసిడెంట్ బొంగు బిక్షపతి, మార్గ కమలాకర్, కార్యవర్గ సభ్యులు,తోటి డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపు





### సాగునీరు అందక ఎండిన పంటలు
### ఎకరాకు రూ. 25 వేలు నష్టపరిహారం
### చెల్లించాలని డిమాండ్
### కాంగ్రెస్ రైతులకు శాపంగా మారింది
### - బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి

దేవరుప్పుల మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న బీఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ఈ నెల గురువారం 20వ తేదీన దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా రైతు సంఘాల నాయకుల మద్దతుతో సకాలంలో సాగునీరు అందక ఎండిపోయిన పంట పొలాలకు ఎకరాకు రూ. 25 వేల చొప్పున రైతులకు రాష్ట్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించాలని రైతు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో రైతులు, రైతు సంఘాల నాయకులు, బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, వివిధ గ్రామాలు గ్రామ నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని రైతు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకి శాపంగా మారిందని పంటలకు నీళ్లు ఇప్పించల్సిన ఎమ్మెల్యే అమెరికా పర్యటన లో తిరుగుతూ రైతులని పట్టించుకోవడం లేదని అన్నారు. గత ప్రభుత్వంలో ఎండాకాలంలో కూడా చెరువులు నిండి మత్తడి పోసిన రోజులు నుండి నేడు పంటలకు నీళ్లు ఇవ్వలేని పరిస్థితి కి వచ్చిందని ఈ అసమర్ధ ప్రభుత్వం మెడలు వంచి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలి నిరస కార్యక్రమంలో రైతులందరు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. ఈ కార్యమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు బస్వ మల్లేశం మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ రాంసింగ్ నాయక్ ప్రధాన కార్యదర్శి చింత రవి మాజీ ఎంపీపీ కొల్లూరి సోమయ్య మండల ముఖ్య నాయకులు ఏల సుందర్ అధికార ప్రతినిధి సుడిగేల హనుమంతు సీనియర్ నాయకులు ఈదునూరి నర్సింహా రెడ్డి జేరిపోతుల సాయిలు జోగు సోమనర్సయ్య కారుపోతుల భిక్షపతి గొడుగు మల్లికార్జున్ కత్తుల విజయ్ కుమార్ రెడ్డి తీగల సత్తయ్య ఆనంతోజు కృష్ణమూర్తి గండిపెల్లి యాకయ్య జోగు సోమనర్సయ్య కూతాటి నర్సింహులు ఈరసారపు ఆగేశం చింత యాదగిరి సోమయ్య చిలుపురం సోమయ్య నల్ల ఉమేష్ బానోత్ రాజన్న మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి కారుపోతుల గిరి బస్వ వెంకన్న తాటిపెల్లి మహేష్ జనగామ సంతోష్ లోడంగి వెంకటేష్ మండల యూత్ ప్రెసిడెంట్ బానోత్ నవీన్ నాయక్ ఎస్సీ సెల్ విభాగం మండల అధ్యక్షుడు మాచర్ల బాబు గుండె రమేష్ అరుణ్ శ్రీనివాస్ వేణు శేఖర్ సామ్రాట్ యాకస్వామి తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువత కోసం రాజీవ్ యువ వికాసం.

### మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్



దంతాలపల్లి మార్చి 18 సూర్య మేజర్ న్యూస్. నిరుద్యోగ యువత కోసం రాజు యువ వికాసం, మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణలోని నిరుద్యోగుల కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు 6వేల కోట్లు కేటాయించబడిందని, ఈ పథకాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని, మంగళవారం మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు పొన్నం శ్రీకాంత్ తెలియజేశారు. ఈ పథకం ద్వారా ఆర్థిక సహాయం ప్రతి లబ్ధిదారుకు రూ. 3 లక్షల వరకు ఆర్థిక సాయం అందించబడుతుంది. కేటగిరి ఒకటి, ఒక లక్ష వరకు రుణాలు, 80 శాతం రాయితితో కేటగిరి రెండు ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు 70 శాతం రాయితీతో, కేటగిరి 3 రెండు లక్షల నుండి మూడు లక్షల వరకు 60 శాతం రాయితీతో రుణాలు అందుతాయని, దరఖాస్తు ప్రక్రియ మార్చి 17 నుండి ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరించబడతాయని ఆయన అన్నారు. దరఖాస్తు చివరి ఏప్రిల్ 5 వరకు ఉంటుందని తెలిపారు. ఎంపిక ప్రక్రియ ఏప్రిల్ 6 నుండి మే 31, వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. ఎంపిక చేయబడిన వారికి జూన్ 2న రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేయబడునున్నారు ఈ పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని యువతి, యువకులు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు డిఏలను వెంటనే ప్రకటించాలి

### ఎన్నికల పరిశీలకులు మండల రాజు
### డిటిఎఫ్ నూతన మండల కమిటీ ఎన్నిక



ఇనుగుర్తిమార్చి 18 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వ ఉపాధ్యాయ ఉద్యోగులకు రావలసిన డిఏలను వెంటనే ప్రకటించాలని నెల్లికుదురు డిటిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు ఎన్నికల పరిశీలకులు మండల రాజు అన్నారు.మంగళవారం మండలంలోనిప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో డిటిఎఫ్ నూతనమండలశాఖను ఎన్నికలఅధికారిగావ్యవహరించిన జిల్లా కౌన్సిలర్ మద్ది మాధవ్,ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరించిన మండలఅధ్యక్షులు రాజుమండల శాఖలో ఎంపిక చేశారు.అనంతరం వారు మాట్లాడుతూఉపాధ్యాయులకు న్యాయంగా రావాల్సినడి ఏ లు,పి ఆర్ సి లు ఇవ్వడానికి ప్రభుత్వంరాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగాలేదు అనడం అని అన్నారు.వెంటనే డిఏలు,పి ఆర్ సి లు ప్రకటించాలని లేనిచో ఉద్యమంచేస్తామని ప్రభుత్వమే డిమాండ్ చేశారు.నూతన మండల శాఖ అధ్యక్షులుగాబుచ్చిరెడ్డి,ప్రధాన కార్యదర్శిగా మహముద్ఉపాధ్యక్షులుగా యుగంధర్,కార్యదర్శులుగా రమేష్,సాగర్,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా సాయికుమార్ లనుఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

## అసెంబ్లీలో బీసీ బిల్లు ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నాం

### బీసీ రిజర్వేషన్ల పెంచుతూ చట్టం చేసిన సీఎంకు, బిల్లుకు మద్దతు పలికిన అన్ని రాజకీయ పార్టీలకు ధన్యవాదాలు

### బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్



హసన్పర్తి, మార్చి18, మేజర్ న్యూస్ (సూర్య).బీసీలకు విద్యా, ఉద్యోగాల్లో, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రాజకీయ రిజర్వేషన్ లను 42 శాతం పెంచుతూ.. నిన్న తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వద్దకొండ వేణుగోపాల్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.ఈ చట్టం బీసీల మొదటి పోరాట విజయం అని ఆయన ప్రకటించారు.

కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ చట్టం చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డికి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, ఇదే సమయంలో ఈ బిల్లుకు బేషరతుగా మద్దతు తెలిపిన బిఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం, సీపీఐ పార్టీల నేతలకు సమస్త బీసీ సమాజం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని ఆయన తెలిపారు.బీసీ బిల్లు ఆమోదం, తదుపరి అమలు కోసం ఢిల్లీ కేంద్రంగా జరిగే పోరాటం పైన అన్ని రాజకీయ పార్టీలు కలిసి రావాలని ఆయన కోరారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో జాతరలో మజ్జిగ పంపిణీ



హసన్పర్తి, మార్చి 18, మేజర్ న్యూస్ (సూర్య)హసన్పర్తి మండల కేంద్రానికి చెందిన కి:శే శ్రీమతి నాగమల్ల రోజా రమణి జ్ఞాపకార్ధంగా శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి జాతరలో మంగళవారం కిట్స్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గౌరవ అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ డిప్యూటీ గవర్నర్ పావుశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ.. ఎండ తీవ్రంగా ఉండడం వల్ల భక్తుల దాహార్తిని తీర్చడం కోసం భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్ల సుధీర్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, ముఖ్య సలహా దారులు బోడ యుగంధర్, మాజీ కానిస్టేబుల్ సూరన్న తదితరులు పాల్గొన్నారు

## కామారెడ్డి పల్లి లో విద్యుత్ ఘాతంతో ఇల్లు దగ్ధం..





### బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా..

### బాధిత కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయాలని డిమాండ్..



పరకాల రూరల్ మార్చి 18 మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామారెడ్డి పల్లి గ్రామంలో షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు పూర్తిగా దగ్ధం కావడం జరిగింది. కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి బాధితులు రేణుకుంట్ల కుమారస్వామి(ధర్మ),సమ్మయ్య కుటుంబాలను పరామర్శించారు.సంఘటన జరిగిన తీరును బాధితులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రమాదంలో ఇంట్లోని వస్తువులు,నిత్యావసర వస్తువులు, వంటసామాగ్రి, 5 క్వింటాళ్ల బియ్యం,రూ.1 లక్ష నగదు కాలి బూడిద అయినట్లు బాదితులు మాజీ ఎమ్మెల్యే తెలుపుతూ వాపోయారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిమాట్లాడుతూ.బాధిత కుటుంబాలను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని కోరారు.పరకాల తహసీల్దార్ కు ఫోన్లో మాజీ ఎమ్మెల్యే మాట్లాడాతూ ఘటన స్థలాన్ని సందర్శించి ఇరుకుటుంబాలకు తక్షణమే బియ్యం,నిత్యావసర సరుకులు అందేలా చూడాలని కోరారు.భాదితులకు ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయం అందజేయాలని ,ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి ఆదుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల వైస్ ఎంపీపీ మధుసూదన్ రెడ్డి జిల్లా సీనియర్ నాయకులు ప్రకాష్ రావు సమ్మిరెడ్డి యూత్ నాయకులు సనత్ మాజీ మండల అధ్యక్షులు అశోక్ మరియు గ్రామ బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అవకాశంఇస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటా

### తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు మల్లేశంగౌడ్

### భరోసా ప్రభుత్వంలోనేప్రజలకు సంక్షేమ పథకాలు అందాయి



నెల్లికుదురు మార్చి 18 మేజర్ న్యూస్(సూర్య) రానున్న స్థానిక ఎన్నికలలో అవకాశం ఇస్తే కంటికి రెప్పలాకాపాడుకుంటానని తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు వీరగాని మల్లేశం గౌడ్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోమల్లేశం గౌడ్ మాట్లాడుతూప్రజలతోమమేకమైవారికష్టసుఖాలను తెలుసుకుంటూవచ్చే స్థానిక ఎన్నికలలో సర్పంచ్ అభ్యర్థిగా అవకాశం ఇస్తేపుట్టిన రుణం తీర్చుకుంటానని,ఏ కష్టం వచ్చినా తీర్చడంలో ముందు ఉంటాననిభరోసా కల్పించారు.గత బారాసప్రభుత్వంలోప్రతిసంక్షేమ పథకంఇంటింటికి చేరాయని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికిఅసత్య వాగ్దానాలు చేసి ప్రజలనుమోసానికి గురిచేసారని అన్నారు.త్వరలోనే కాంగ్రెస్ గద్దెదదిగుతుందని తిరిగిబారాస అధికారంలోకి వస్తుందనిఅన్నారు.

## గవర్నర్ చేతులమీదుగా అవార్డులు అందుకున్న ఫొటో జర్నలిస్టులను సన్మానించిన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ.



హనుమకొండ ,మార్చి 18 ,మేజర్ న్యూస్ సూర్య,బషీర్ బాగ్ లోని సురవరం ప్రతాప్ రెడ్డి ఆడిటోరియంలో, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) అనుబంధ సంఘం తెలంగాణ స్టేట్ ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ నిర్వహించిన ఉత్తమ ఫోటో జర్నలిస్టు అవార్డుల కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చేతులమీదుగా అవార్డులు అందుకున్న వరంగల్ ఫొటో జర్నలిస్టులు వీరగోని హరీష్, గొట్టె వెంకన్న, దాసరి శ్రీనివాసులు లను మంగళవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ముగ్గురు ఫొటో జర్నలిస్టులకు శాలువాలు కప్పి, మెమెంటో లను అందించి సత్కరించారు. పత్రికల్లో వచ్చే వార్తల్లో ఫొటోలకు ప్రత్యేక స్థానముందని, ఎన్నో పదాల్లో చెప్పలేని భావాలను ఒక్క ఫొటో ద్వారా చెప్పవచ్చని అన్నారు. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సభ్యులైన ఫొటో జర్నలిస్టులు గవర్నర్ చేతులమీదుగా అవార్డులు అందుకోవటం గర్వకారణమని అన్నారు. ఫొటో జర్నలిస్టులకోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించిన టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీకి, ప్రధాన కార్యదర్శి రాంనారాయణకి, ఫొటో జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు గంగాధర్, కేఎన్ హరి గారలకు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ తరపున కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు బొడిగె శ్రీను, యంసాని శ్రీనివాస్, సీనియర్ జర్నలిస్ట్ గుంటి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పది లో మంచి ఫలితాలు సాధించాలి.

## నిరాశకు గురైన అధికారులు ప్రజాప్రతినిధులు..








ధర్మసాగర్ మార్చు 18 (మేజర్ న్యూస్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో దేవాదుల మూడో పేజ్ లో నీటి విడుదల కోసం ఏర్పాటు చేస్తే సమావేశం రద్దు కావడంతో అధికారులు ప్రజాప్రతినిధులు నిరాశకులోనయ్యారు. ధర్మసాగర్ మండల కేంద్రంలో కడియం శ్రీహరి నేతృత్వంలో మూడవ దశ దేవాదుల నీరు ధర్మసాగర్ చెరువుకు పంపింగ్ అవుతుందని హడావిడి చేసి విలేకరుల సమావేశాన్ని చెరువు వద్దనే నిర్వహిస్తున్నట్లుగా ప్రకటన చేశారు. దీంతో ధర్మసాగర్ రిజర్వాయర్ లోని దేవాలయంవద్ద హనుమకొండ జిల్లా జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో సభ ఏర్పాట్లను విలేకరుల సమావేశం ఏర్పాట్లపై అన్ని పగడ్బందీగా నిర్వహించారు. పోలీసు సిబ్బంది సైతం హడావిడి సృష్టించి బాంబ్స్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో దేవాదుల చెరువు కట్టపై సమావేశం వద్ద తనిఖీలు నిర్వహించి హడావిడి సృష్టించారు చివరకు సమావేశం రద్దు కావడంతో నిరాశగా వెను తిరిగారు. ఈ ఏర్పాట్లు జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి నేతృత్వంలో జిల్లా పౌర సంబంధాల శాఖ ఇరువురు కలిసి అన్ని ఏర్పాట్లు టెంటు సభా వేదిక, సౌండ్ సిస్టం, లైటింగ్ ,పూర్తి చేసి చివరి నిమిషంలో రద్దు కావడంతో అధికారులు, నాయకులు నిరాశతో వెను తిరిగారు. దేవాదుల మూడవ లైన్ ట్రయల్ రన్ చేస్తూ నీటిని విడుదల చేస్తారన్న ఆశలు నిరాశలుగా మిగిలిపోయాయి. దీంతో సమావేశానికి హాజరైన రైతులు సైతం నిరాశకు గురయ్యారు.











### విద్యార్థి భవిష్యత్తుకు పునాది పదవ తరగతి

### పదవ తరగతి విద్యార్థుల కు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, అందజేసిన కొత్తగూడ ఎస్ ఐ. పి. కుశ కుమార్.

కొత్తగూడ మార్చి 18 (మేజర్ న్యూస్ (సూర్య) విద్యార్థులు పది లో మంచి ఫలితాలు సాధించాలని కొత్త గూడ ఎస్ ఐ పి కుశకుమార్ అన్నారు. మంగళవారం రోజున కొత్త గూడ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పొగుల్ల పల్లి, ఓటాయి, సాది రెడ్డిపల్లి, కేజీబీవీ పోలారం, ఎదుల్లపల్లి,లో పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో, ముఖ్యఅతిథిగా, ఎస్ఐ పి కుశకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. అనంతరం సమాజంలో మానవత విలువలు క్షీణించిపోతున్న సందర్భంగా పెద్దలను తల్లిదండ్రులను గౌరవించే విధంగా ఉండాలని విద్యార్థులకు తల్లిదండ్రుల ఆశీస్సులు ఉండాలని, విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించి మండలానికి మంచి పేరు తేవాలని విద్యార్థి దశ నుండి ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని విద్యార్థులు అందరూ చక్కగా చదువుకొని పదవ తరగతి పరీక్షలు మంచి మార్కులు సాధించాలని విద్యార్థి భవిష్యత్తుకు పునాది ఈ పదవ తరగతి అని జీవితంలో అందరూ సేవాభావం కలిగి ఉండాలన్నారు. అనంతరం పదవ తరగతి పరీక్షలు రాయబోయే విద్యార్థులకు, ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నులు, ఇతర సామాగ్రి, విద్యార్థులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి గుమ్మడి లక్ష్మీనారాయణ తను రచించిన “ఆది యోధులు,” “అజరామరులు”, ఎస్సై కి బహుకరించడం జరిగింది. అనంతరం ఎస్ ఐ కుశ కుమార్ ను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, గుమ్మడి లక్ష్మీనారాయణ,ప్రధానోపాధ్యాయులు, సి హెచ్ విష్ణువర్ధన్

రావు,ఉపాధ్యాయులు, నెల్లుట్ల భాస్కర్, ఎం సుమన్ డి సుధాకర్ ఎండి పాషా మియా, ఎండి మస్తాన్, దనుసరి అంజయ్య, వెంకటేశ్వర్లు, వేణు కృష్ణమోహన్ ఎలేంద్ర సుజాత రామస్వామి పి ఎస్ హెచ్ ఎం ఎం కన్నయ్య ముల్కం వీరస్వామి, ఈసాల లక్ష్మయ్య, సారంగపాణి, దాత మోహన్ లాల్, తదితరులు పాల్గొన్నారు.

# ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉన్నతీకరించాలి

## 30 పడకల ఆసుపత్రి కోసం బిజెపి ధర్నా

భీమదేవరపల్లి, మార్చి 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆసుపత్రిగా ఉన్నతీకరించాలని బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని ముల్కనూరులో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు పైడిపల్లి పృథ్వీరాజ్ మాట్లాడుతూ భీమదేవరపల్లి మండలానికి వెంటనే 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి,కనీసం పేద ప్రజలకు వైద్యాన్ని అందించలేని దౌర్భాగ్య పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. నియోజకవర్గం లో మంత్రి పొన్నం ప్రభాకర్ పాదయాత్ర చేస్తానని చెప్పి, 15 నెలలు గడుస్తున్న ఒక్క గ్రామంలో కూడా పాదయాత్ర చేయలేదని విమర్శించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఎల్కతుర్తి-మెదక్ జాతీయ రహదారికి రూ.850 కోట్లు నిధులు తెస్తే, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలనకు వచ్చారని ఎద్దేవా చేశారు.30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని కేటాయించకపోతే మండలంలోని 25 గ్రామాల ప్రజలతో హుస్నాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును త్వరలో ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల కొమురయ్య, గండు సారయ్య, గుండెల్లి సదానందం, తీగల రాజు, దొంగల వేణు తదితరులు పాల్గొన్నారు.



# బీసీ బిల్లు పై హర్షాతిరేకాలు



## సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

భీమదేవరపల్లి, మార్చి 18(మేజర్ న్యూస్ సూర్య):బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లును తెలంగాణ అసెంబ్లీ మంగళవారం ఆమోదం తెలిపిన సందర్భంగా మండలంలోని ముల్కనూరులో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు స్థానిక నాయకులు క్షీరాభిషేకం నిర్వహించారు. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం లభించడం పట్ల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా వ్యవహరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, కాంగ్రెస్ నాయకులు చంద్రశేఖర్ గుప్తా, జక్కుల అనిల్, ఘనవేని కొమురయ్య, గజ్జల రమేష్, పొన్నాల మురళి, ఎదులాపురం తిరుపతి, పోగుల శ్రీకాంత్, గుడికందుల రాజు, వల్లెపు మహేందర్, బొల్లంపల్లి రమేష్, జైపాల్ రెడ్డి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చట్టంపై ఎమ్మార్పీఎస్ సంబరాలు



భీమదేవరపల్లి, మార్చి 18(మేజర్ న్యూస్ సూర్య):హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో ఎస్సీ వర్గీకరణ చట్టంపై ఎమ్మార్పీఎస్ నాయకులు మంగళవారం సంబరాలు నిర్వహించారు. మండలంలోని ముల్కనూరులో ఎమ్మార్పీఎస్ హుస్నాబాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్ల వెంకటస్వామి మాట్లాడుతూ

మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటానికి నేడు తెలంగాణ రాష్ట్ర శాసనసభ చారిత్రాత్మక చట్టం చేయడంపై దళిత నాయకులు ముల్కనూర్ లోని అంబేద్కర్ కూడలి వద్ద బాణసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణికుంట్ల బిక్షపతి, చెప్యాల ప్రకాష్, హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, ద్యాగల సారయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్టంపల్లి ఐలయ్య, మాజీ మండల అధ్యక్షుడు ఊస కోయిల ప్రకాష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, కండె సుధాకర్, సంజీవ్ అంబాల చక్రపాణి, కండె చక్రపాణి, ఎమ్మార్పీఎస్ నాయకులు, దళిత బహుజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో యువకుడు మృతి

**- మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం**

**ఎల్లంపేటలో ఘటన**



మరిపెడ మార్చి 18,మేజర్ న్యూస్ (సూర్య): విద్యుదాఘాతంతో యువకుడు మృతి చెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎల్లంపేట గ్రామంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లంపేట గ్రామానికి చెందిన బత్తెం శ్రీను కళమ్మ దంపతులు వ్యవసాయం కూలీలుగా పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. వారికి ఇద్దరు కుమారులు పెద్ద కుమారుడు బత్తెం అజయ్(21) గ్రామంలోనే ఉంటూ విద్యుత్ శాఖలో ప్రయివేటు హెల్పర్ గా మూడేళ్లుగా పని చేస్తున్నట్లుగా కుటుంబసభ్యులు తెలిపారు. అయితే మంగళవారం ఇంట్లో ఎల్లమ్మ పండగ చేయగా రాత్రి సమయంలో కరెంటు సమస్య రావటంతో చెక్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురైయ్యాడు. వెంటనే స్పందించిన కుటుంబసభ్యులు హుటాహుటిన ఓ ప్రయివేటు వాహనంలో మరిపెడకు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయినట్లు స్థానికులు తెలిపారు.

# కొమ్మాల ఆలయంలో కుడా చైర్మెన్ పూజలు



గీసుగొండ మార్చి 18 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లాలోని ప్రసిద్ధమైన కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామి జాతర బ్రహ్మోత్సవాల్లో భాగంగ రథోత్సవం వైభవంగా జరిగింది.వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ఈవో అద్దంకి నాగేశ్వరరావు,అర్చకులు చక్రవర్తుల శ్రీనివాసచార్యులు,రామాచార్యులు,విష్ణు ఫణింద్ర,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అసత్య ఆరోపణలు మానుకోవాలి

**-రాజకీయంగా ఎదుగుదల**

**ఓర్వలేక ఆరోపణలు**



వరంగల్ టౌన్ , మార్చి 18 ,మేజర్ న్యూస్,నగరంలోని 14వ డివిజన్ ఏనుమాముల ఎన్టీఆర్ నగర్ లో సోమవారం మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ పై కొందరు మహిళలు దుష్ప్రచారాలు చేయడం సిగ్గుచేటు అని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సౌరం అభిలాష్ అన్నారు. నిజాయితీగల కార్యకర్త అయిన గత 26 సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్ను గా ఉన్న వ్యక్తి పై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయంగా ఆయన ఎదుగుదల చూడలేక ఆరోపణలు చేయడం పట్ల ఆయన తీవ్రంగా ఖండించారు